


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
జనవరి 31, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-




## ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారానికి బ్రేక్!

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు
- తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు కొత్త సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించవద్దు
- కోదండరాం, అమీర్ ఆలీఖాన్ ప్రమాణస్వీకారానికి తెలంగాణ హైకోర్టు బ్రేక్!
- కోదండరాం, అమీర్ అలీఖాన్ ల నియామకాన్ని హైకోర్టులో సవాల్ చేసిన బీఆర్ఎస్ నేతలు
- తమ పిటిషన్ తేలేవరకు ప్రమాణ స్వీకారాన్ని నిలిపివేయాలని విజ్ఞప్తి
- యథాతథస్థితిని కొనసాగించాలని హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారానికి తెలంగాణ హైకోర్టు బ్రేక్ వేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు కొత్త ఎమ్మెల్సీలతో ప్రమాణ స్వీకారం చేయించవద్దని ఆదేశాలు జారీ చేసింది. వచ్చే నెల 8వ తేదీ వరకు యథాతథస్థితిని కొనసాగించాలని తెలిపింది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా

# వేసవి కాలంలో తాగునీటి సమస్య రాకుడదు



- ఆ బాధ్యతలు సర్పంచ్‌లదే
- గ్రామాల్లో తాగునీటి నిర్వహణ విధులు సర్పంచ్‌లకే..
- ఇంటింటికీ నీళ్లను అందించే బాధ్యతను వాళ్లకే ఇవ్వాలి
- అవసరమైన విధివిధానాలు రూపొందించాలని అధికారులకు సూచన
- వచ్చే వేసవికాలంలో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలి
- గ్రామాల్లో తాగునీటి నిర్వహణ, నల్లాలు, పైపులైన్ల మెయింటెనెన్స్ మాత్రమే విడిగా సర్పంచులకు అప్పగించాలి

హైదరాబాద్

గ్రామాల్లో తాగునీటి నిర్వహణ విధులను సర్పంచులకు అప్పగించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇంటింటికీ నీళ్లను అందించే బాధ్యతను వాళ్లకే ఇవ్వాలని అన్నారు. అందుకు అవసరమైన విధివిధానాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామాల వరకు రక్షిత మంచి నీటిని సరఫరా చేసే బాధ్యతను మిషన్ భగీరథ విభాగమే తీసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డితో కలిసి సంబంధిత విభాగాల అధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ, నల్లాలు, పైపులైన్ల మెయింటెనెన్స్ మాత్రమే

## గద్దర్ విగ్రహ ఏర్పాటుకు లైన్‌క్లియర్

- స్థలం కేటాయించిన రేవంత్ సర్కార్
- ట్యాంక్ బండ్ పై గద్దర్ విగ్రహం ఏర్పాటుకు రేవంత్ సర్కార్ గ్రీన్ సిగ్నల్
- విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్న హామీని నిలబెట్టుకున్న రేవంత్
- విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాలు




సంగారెడ్డి

తెలంగాణ ఉద్యమ గొంతుక.. ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయ్యింది. విప్లవ కవి, ప్రజా గాయకుడు గద్దర్ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట నిలబెట్టుకుంది. హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారు. గద్దర్ విగ్రహ ఏర్పాటుకు టీఎస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెల్లాపూర్ మున్సిపాలిటీ చేసిన తీర్మానానికి ఆమోదం తెలిపింది. విగ్రహ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని కేటాయిస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. గద్దర్ మరణ వార్త తెలిసిన వెంటనే రేవంత్ రెడ్డి ఆసుపత్రికి చేరుకున్న సంగతి తెలిసిందే. ఆయన భౌతికకాయాన్ని ఎల్బీ స్టేడియంకు

## ఎంపీల సస్పెన్షన్ ఎత్తివేత

- ప్రస్తుత పార్లమెంట్ చివరి సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం
- ఈ సమావేశాల్లో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రతిపాదించనున్న కేంద్ర సర్కార్
- సస్పెండ్ అయిన ఎంపీలందరినీ సభకు వచ్చేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం తరపున విన్నవించినట్లు వెల్లడి
- ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న మంత్రి నిర్మలా సీతారామన్



## బీసీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి

- ముఖ్యమంత్రి రేవంత్ ని కలిసిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య
- సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్.కృష్ణయ్య
- రేవంత్ రెడ్డికి శాలువా కప్పి సత్కరించిన రాజ్యసభ సభ్యుడు
- బీసీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎంను కోరిన ఎంపీ



హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య సచివాలయంలో కలిశారు. మంగళవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఉన్నారు. రేవంత్ రెడ్డికి ఆర్.కృష్ణయ్య శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా బీసీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు. మంత్రివర్గ విస్తరణలో ఉపముఖ్యమంత్రి పదవితో పాటు ఐదు మంత్రి పదవులు బీసీలకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసే దిశగా సాగుతుండటంతో హామీలపై నమ్మకం ఏర్పడిందన్నారు.



## ఝార్ఖండ్‌లో నాయకత్వ మార్పు

- హేమంత్ సోరెన్ భార్యకు పగ్గాలు
- మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్
- తన అధికారిక నివాసంలో మంత్రులు, జేఎంఎం ఎమ్మెల్యేలతో భేటీ
- ఈ సమావేశానికి ఆయన సతీమణి కల్పన కూడా హాజరు కావడంతో నాయకత్వం మారొచ్చనే ఊహాగానాలు

### ఆ ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రభుత్వం

## సహకరించాలి



- కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికు లేఖ
- జంట నగరాలకు వస్తున్న రైల్వే ప్రయాణికులకు మరింత సౌలభ్యాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
- చర్లపల్లి టర్మినల్ నిర్మాణానికి కొన్ని అడ్డంకులు ఉన్నాయి
- ఆ ప్రాజెక్టు కోసం భూ కేటాయింపులు కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉంది
- రహదారి విస్తరణకు సహకారం అందించాలి

# గట్టుప్పల్‌లో 24 గంటలు బెల్టు షాపులు జోరుగా దందా







## విచ్చలవిడిగా బెల్టు షాపులకు సరఫరా చేస్తున్న గట్టుప్పల్ శ్రీ లక్ష్మి వైన్స్

## చూసి చూడనట్లు వదిలేస్తున్న అబ్కారిశాఖ

## అధికారుల కన్నుసన్న లోనే జరుగుతున్నాయని ప్రజల గుసగుసలు




గట్టుప్పల్ వార్తమిర్రర్ ప్రతినిధి జనవరి 30: తెలంగాణ రాష్ట ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా మద్యం భూతన్ని తెలంగాణ నుండి పారాదోలాలని ఉక్కు సంకల్పంతో చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే కానీ వైన్స్ యజమానులు, అధికారులు పట్టించుకోకుండా రైతుల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారు, నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం(గ్రా) ఉన్న శ్రీలక్ష్మి వైన్స్ నుండి బెల్టుషాపులకు విచ్చలవిడిగా సప్లై చేస్తున్నారు గట్టుప్పల్ మండలమే కాకుండా పక్క మండలంలో ఉన్న బెల్టు షాపులకు కూడా ఇస్తున్నారని , మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అధికారులకు బెల్టు షాపులు బంద్ చేయించండి అని ఆదేశాన్ని ఇచ్చిన కూడా అతని మాటలను తుంగలో తొక్కి సంపాదనే లక్ష్యంగా జేబులు దండుకుంటున్నారు,అబ్కారిశాఖ చూసి చూడనట్లు వ్యవహారిస్తూ ప్రజల ఆరోగ్యం పాడుచేస్తున్నారని ఇప్పటికైనా బెల్టు షాపులకు మందు సప్లైయ్ కాకుండా చూడాలని అన్నారు,అలాగే గట్టుప్పల్ లో రాత్రి పగలు అనే తేడా లేకుండా 24 గంటకు బెల్టు షాపులు విచ్చలవిడిగా నడుస్తున్న పట్టించుకునే నాధుడే లేడని ఇప్పటికైనా పట్టించుకోని మా కుంటుంబాలు బాగుచేయాలనీ పలువురు మహిళలు గ్రామ ప్రజలు మోరపెట్టుకుంటున్నారు.



### ఘనంగా స్వతంత్ర సమరయోధుడు మహాత్మా గాంధీ 76వ వర్ధంతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 30(వార్త మిర్రర్): స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను, పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి అమరుల సంస్మరణార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో ప్రాణాలు త్యాగం చేశారని, దేశ సముపార్జన కోసం అమరులైన ఆ త్యాగమూర్తుల జ్ఞాపకార్థం జాతిపిత గాంధీ వర్ధంతి జనవరి 30న అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. స్వేచ్ఛ కోసం సత్యం, అహింస మార్గాన్ని ఎంచుకొని పలు ఉద్యమాలు చేశారన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల పోరాటాలు, ప్రాణ త్యాగాలు వెలకట్టలేని వని చెప్పారు. అలాంటి మహనీయుల ఆశయాలు, విలువల స్ఫూర్తితో నేటి తరం ముందుకు సాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు మధుసూదన్ రాజు, డిఆర్వో రవీంద్రనాథ్, డిసిఓ వేంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### పంచాయతీ భవనాలను ప్రారంభించిన ఎంపీపీ సరళ, జడ్పిటీసి తిప్పన

మిర్యాలగూడ, జనవరి 30:-(వార్త మిర్రర్) : మిర్యాలగూడ మండలం చింతపల్లి మరియు హట్యా తండ, తక్కెళ్లపహడ్ తండా గ్రామాలలో ఎంజిఆర్జివిఎస్ నిధుల నుంచి 60 లక్షల రూపాయలతో నిర్మాణం పూర్తి చేసుకున్న నూతన గ్రామ పంచాయతి భవనాలను మాజీ శాసన సభ్యులు, జడ్పీటీసీ తిప్పన విజయసింహ రెడ్డి గారు మరియు ఎంపీపీ నూకల సరళ హనుమంతు రెడ్డి గారితో కలిసి ప్రారంబించారు. కార్యక్రమములో సర్పంచ్ లు బానావత్ లలిత సక్రు నాయక్, లచ్చిరాం నాయక్, భూక్యా సైదమ్మ మాంజ నాయక్, రైతు బంధు జిల్లా కమిటీ మెంబర్ చౌగాని బిక్షం గౌడ్,మాజీ ఎంపీటీసీ లు భూక్యా సైదా నాయక్, పానుగోతు ఈశ్వర్ నాయక్, కిషన్ నాయక్, చింతల వెంకటేశ్వర్లు, మూడు గ్రామాల పాలక వర్గం, గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించండి

### బిల్లులపై ప్రభుత్వం డిక్లరేషన్ ఇవ్వాలి

### సర్పంచ్‌ల సంఘం కల్వకుర్తి మండల అధ్యక్షుడు ఎముక జంగయ్య



హైదరాబాద్, వార్త మిర్రర్ : గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్లు వెచ్చించిన పెండింగ్ నిధులను ప్రభుత్వం నిర్ణీత సమయంలో చెల్లించాలని కల్వకుర్తి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఎముక జంగయ్య కోరారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సర్పంచ్లు కాంట్రాక్టర్ అవతారం ఎత్తారని, ఏ పని అయిన గత ప్రభుత్వం సర్పంచ్ల ద్వారనే చేయించిందని, దీంతో సకాలంలో కొన్ని బిల్లు లు రాక సర్పంచ్లు అనేక ఇబ్బందులకు గురైయ్యారన్నారు. మరికొంతమంది సర్పంచ్లు ఆత్మహత్యలకు పాల్పడినారని ఆయన అన్నారు. సర్పంచ్ల పదవికాలం ముగుస్తున్నందున, పెండింగ్ బిల్లులను సర్ప ంచ్లకు ఈ ప్రభుత్వం సకాలంలో చెల్లించాలన్నారు. జనవరి 25, 2019 సం?లో ఎన్నికలు జరిగాయని, ఫిబ్రవరి 2వ తేదీ నాడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రమాణస్వీకారం చేయడం జరిగిందని, కానీ అక్టోబ ర్ మొదటి వారంలో జాయింట్ చెక్ పవర్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఆ ప్రక్రియ పూర్తయ్యే సరికి మరో రెండు నెలల సమయం పట్టిందని, ఆ తర్వాత రెండు పర్యాయాల సుమారు సంవత్సర %ూ%న్నర కరోనాతో చేసిన పనులకు డబ్బులు రాక, పనులు చేయలేక సమయం వృథా అయ్యిందని సర్పంచ్ ఎముక జంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్లు కాంట్రాక్టర్లుగా మారి స్మశాన వాటిక, క %ూ%పోస్టు, రైతు వేదికలు తదితర పనులు చేసి, సరైన సమయానికి ఎం.బిలు పూర్తికాక, బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులకు సర్పంచ్లు గురైయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున వీది దీపాల కో సం ఈఈఎస్ఎల్ సంస్థను ఏర్పాటు చేశారని, ఆ సంస్థ పత్తాకు కూడా గ్రామాలలో కనిపించలేదని, ఆ భారం సర్పంచ్లపై పడిందన్నారు. గతంలో పలు గ్రామాలలో చేసిన సర్పంచ్ల చేసిన పనుల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, వాటిని తక్షణమే చెల్లించాలని ఆయన విన్నవించారు. పంచాయతీ సెక్రట రీల నుండి 15వ ఆర్థిక సంఘం సంబంధించిన కీలను ఉన్నతాధికారులు తీసుకుంటున్నారని, ఇప్పటి కి 18 నెలలు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులు జమ కాలేదని, సం?రానికి ఒక సారి వచ్చే గ్రామ పంచాయతీ నిధులతో సర్పంచ్లు ఏలా ముందుకు వెళ్తారో ఆలోచించాలన్నారు. గ్రామ పంచాయతీ రెవెన్యూ పరిధిలో ఆయా పొలాల రిజిస్ట్రేషన్లు జరిగితే, 0.5 శాతం గ్రామ పంచాయతీలకు ఆదాయ 30 వచ్చేదని, ఈ పద్దతిని కూడా తీసువేయడం జరిగిందన్నారు. ఏది ఏమైన సర్పంచ్ల పెండింగ్ బిల్లులను చెల్లించాలని, లేక పోతే సర్పంచ్లు ఆర్థికంగా, మానసికంగా మరింత అవమానానికి గురైయ్యే అవకాశం ఉందని తెలంగాణ ప్రభుత్వానికి విజప్తి చేశారు. త్వరలో స్పెషల్ ఆఫీసర్ల పాలన రాబోతున్నందున పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ప్రభుత్వం ఓ డిక్లరేషన్ ఇవ్వాలని సర్పంచ్ ఎముక జంగయ్య కోరారు.

## కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ కార్మికుల, రైతుల, కార్మికుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

### "యండి. జహంగీర్ పిలుపు"




ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 30 : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ కూలీల, రైతుల, కార్మికుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడుదామని అవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యండి.జంహంగీర్ పిలుపు నిచ్చారు. మంగళవారం సుందరయ్య భవన్ భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ వ్యవసాయ, సహకార రంగాలను కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి పెద్ద కుట్రలు చేస్తుందని విమర్శించారు. అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని, అడవి హక్కుల చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా వాటికి అనేక తూట్లు పొడుస్తూ మొత్తం ఎత్తివేయాలనే కుట్రలో భాగంగా అనేక తప్పుడు పద్ధతులు అనుసరిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. కేంద్ర రంగాలైన రైల్వే, రక్షణ, విద్యుత్తు, పబ్లిక్ సర్వీస్ లను ప్రైవేటు పరం చేయాలని ఆలోచనలను రోజురోజుకు తీవ్రతం చేస్తూ వాటిలో అధిక పెట్టుబడులను ప్రైవేటు వ్యక్తులకు, కార్పొరేట్ శక్తులకు ఇస్తుందని దీనికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇప్పటికైనా నిత్యవసర వస్తువుల పైన విధించిన జీఎస్టీని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, కిరోసిన్ వంట గ్యాస్ లపై ఎక్సైజ్ సుంకం కూడా తగ్గించాలని కోరినారు. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించి 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా మాట్లాడుతూ ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, 2022 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ ఫిబ్రవరి 26న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ బంద్ ,సమ్మెను కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఇంకాఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు , రాచకొండ రాములమ్మ జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య జిల్లా సహాయ కార్యదర్శులు గుంటోజి శ్రీనివాస్ చారి , సల్లూరి కుమార్ , కూకుట్ల చొక్కాకుమారి జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య , దొడ్డి బిక్షపతి ,బోయ యాదయ్య , ఎర్ర ఊశయ్య , మెతుకు అంజయ్య , కొండాపురం యాదగిరి, రాపోతు పద్మ , బొల్లెపల్లి కిషన్ ,మానే సాలయ్య పాల్గొన్నారు.



## బద్దుల యాదయ్య మరణం బాధాకరం

### బండలేమూర్ గ్రామ సర్పంచ్ మంగా శ్రీనివాస్ ఆర్థిక సహాయం

వార్తమిర్రర్,ర్ ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 30 : మంచాల మండలం బండలేమూర్ గ్రామానికి చెందిన బద్దుల యాదయ్య హై బీపీ తో మరణించిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబానికి ఓదార్చడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని వారు తెలియజేశారు.గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ దాదాపుగా 9 సంవత్సరాల నుండి చనిపోయిన ప్రతి పేద కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సహాయం చేస్తూ ఆ కుటుంబాలకు అండగా నిలవడం జరుగుతుంది. అలాగే మరెన్నో కార్యక్రమాలు గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ పేద ప్రజల కోసంచేస్తున్నారని కొనియాడుతున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్, ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి, వార్డు నెంబర్ జనార్ధన్, డైరెక్టర్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ డైరెక్టర్ చంద్రయ్య, చెన్నారెడ్డి గూడెం సర్పంచ్ మరియు ఉప సర్పంచ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు వట్టి యాదయ్య, కేలోత్ సక్య, విక్రం గౌడ్, జోగు రాజు తదితరులు హాజరయ్యారు.

## కాళేశ్వరం కుట్రలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ కు భాగస్వామ్యం

### బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎంవి గుణ



మందమర్రి జనవరి 30: వార్త మిర్రర్ ప్రతినిధి : గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కుట్రలో ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కి సైతం భాగస్వామ్యం ఉందని బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం వెంకటేష్(ఎంవి గుణ) ఆరోపించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సుందర శాల గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వివేక్ కాళేశ్వరం ప్రాజెక్టు కుట్రలో భాగంగా కేసీఆర్ పై చర్యలు తీసుకోవాలని చేసిన వాక్యాల పై మంగళవారం ఆయన ప్రకటనలో స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాళేశ్వరం ప్రాజెక్టు శంకుస్థాపన మే,2016లో జరిగిందని, అదే సంవత్సరం నవంబర్ లో వివేక్ వెంకటస్వామి ప్రభుత్వ సలహాదారులుగా నియమితులయ్యారని గుర్తు చేశారు. అప్పటి మొదలు 2019 ఎంపీ ఎన్నికల వరకు ఆయన అదే పదవులు కొనసాగి, ఎంపీ టికెట్ దక్కకపోవడంతో ఆయన టిఆర్ఎస్ పార్టీని వీడి, బయటకు వచ్చారన్నారు. జూన్ 2019లో కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రారంభత్సవం జరిగిందని, దాదాపు ప్రాజెక్టు పూర్తి అయ్యే వరకు ఎమ్మెల్యే వివేక్ టిఆర్ఎస్ ప్రభుత్వం లోనే ఉన్నారని తెలిపారు.కేసీఆర్, బాల్క సుమన్, హరీష్ రావు ల తోపాటు తనపై సైతం చర్యలు తీసుకోవాలని వివేక్ చెప్పాలి కానీ, కేవలం కండువా మార్చినంత మాత్రాన ఆ కుట్రలో ఆయనకు భాగస్వామ్యం లేకుండా పోదని ఆరోపించారు.ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామితోపాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు లకు సైతం కాళేశ్వరం కుట్రలో భాగమే అన్న విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

## జి.పి. నిధుల దుర్వినియోగం పై సి.బి.ఐ. విచారణ జరిపించండి
## బాధ్యులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
## జిల్లా కలెక్టర్ ను కోరిన చుక్క గంగారెడ్డి



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: జనవరి 30:

జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన భారీ నిధుల దుర్వినియోగంపై సిబిఐ అధికారుల చే విచారణ జరిపించి బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంగళ వారం జగిత్యాల జిల్లా కలెక్టర్ ను చుక్క గంగారెడ్డి కోరారుమంగళ వారం ఆయన జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు ఈసందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు సర్పంచ్ మూల సుమలత ఆమె భర్త మూల శ్రీనివాస్ గౌడ్ లు ఉద్దేశ్య పూర్వకంగానే భారీగా నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు ఇప్పటికే తాను విజిలెన్స్ అధికారులకు పలు పిర్యాదులు చేయడం కూడా జరిగిందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకు వెళ్తానని ఆయన సూచించారుచేయని పనులకు చేసినట్లుగా పాత పనులకే కొత్త బిల్లులుగా దొంగ బిల్లులు దొంగ రికార్డులు సృష్టించారని అన్నారుపంచాయతీ కార్యదర్శులు మహబూబ్ పాషా నరేందర్ లతో పాటు కొందరు వార్డ్ సభ్యులు కొందరు అధికారులు ఉన్నతాధికారులు సిబ్బంది కూడా ఇందుకు సహకరించారని ఆయన ఆరోపించారు. దొంగ రికార్డులు దొంగ బిల్లులు పెట్టి గ్రామ పంచాయతీకి చెందిన బ్యాంక్ ఖాతాల నుండి అక్రమంగా నిధులు డ్రా చేశారని అన్నారు చట్టపరంగా ధర్మంగా నీతి నిజాయితీతో న్యాయపోరాటం చేసిన మాపై అనేక కుట్రలు కుతంత్రాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్ని పిర్యాదులు చేసినా ఉన్నతాధికారులు సరైన సమయంలో సరైన విధంగా విచారణ చేపట్టలేదన్నారు పాలకులతో కుమ్మక్కై భారీగా ప్రజా ధనం దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు జిల్లా కలెక్టర్ తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ఆదేశాలను ఆర్డర్లను కూడా బే ఖాతర్ చేశారని అన్నారుఇప్పటికీ కూడా పాలకులతో కుమ్మక్కై చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని. చట్టాలనే వారి చుట్టాలుగా మార్చుకొని ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారని విలువైన అధికారుల విధులను సమయాన్ని వారికి ఉన్న అధికారాన్ని కూడా దుర్వినియోగం చేశారని తెలిపారు విజిలెన్స్ అధికారులకు పిర్యాదులు చేసినా రాజకీయంగా విచారణ నిలిపి వేయించుకొన్నారని అన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సి.ఐ.డి అధికారులచే సమగ్ర విచారణ జరించి బాద్యులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దుర్వినియోగం అయిన ప్రజా ధనం మొత్తం తగు వడ్డీతో సహా రికవరీ చేయాలని ఆయన కోరారు చీటింగ్ క్రిమినల్ కేసుల నమోదు కోసం బుగ్గారం పోలీస్ స్టేషన్ లో కూడా పిర్యాదు చేయడం జరిగిందని ఆయన వివరించారు త్వరలో మరిన్ని నిఘా సంస్థలకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం అయిన హై కోర్ట్ లో కూడా పిర్యాదులు చేయనున్నట్లు చుక్క గంగారెడ్డి తెలిపారు



## నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన చీప్ విప్
## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి :జనవరి 29:

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు జగిత్యాల జిల్లావెల్గటూర్ మండలం వెల్గటూర్ నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారుఅనంతరం ప్రభుత్వం నుండి శిక్షణ పూర్తి చేసుకున్న బ్యూటీషన్ కోర్సుకు సంబందించిన సర్టిఫికెట్లను లబ్ధిదారులకు విప్ పంపిణీ చేశారుఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సావ కార్యక్రమంలో మమల్ని భాగస్వాములను చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారురాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్య శ్రీ పరిధి 10 లక్షలకు పెంపు వంటి హామీలను ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనేఅమలు చేయడంజరి గిందన్నారుమిగిలిన వాటి అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనిలక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు వెల్గటూర్ మండలంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని,ఈ ప్రాంత ప్రజలకు సాగు,త్రాగు నీరు అందించేవిషయంలో ఎక్కడ రాజీ పడేది లేదని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి సర్పంచ్ మురళిఎంపీపీ లక్ష్మి జెడ్పీటీసీ సుధారాణి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ ఉప సర్పంచ్ సందీప్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రావు ఉదయ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు



## డ్యూటీ లో నిజాయితీని చాటుకున్న కానిస్టేబుల్
## ను సత్కరించిన టిటిఐ బేగంపేట్ ఏసిపి శంకర్ రాజు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 30.. విధి నిర్వహణలో నిజాయితీ చాటుకున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ను టిటిఐ బేగంపేట్ ఏసిపి శంకర్ రాజు ఘనంగా సత్కరించారు. అన్నపూర్ణ అను వ్యక్తి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి చందా నగర్ కు ఆటోలో వెళ్లుచుండగా దారిలో రైతి ఫైల్ బస్సు స్టాండ్ వద్ద తన యొక్క బ్యాగ్ పడిపోయింది. ఇది గమనించకుండా ఆమె అక్కడి నుండి వెళ్లి పోయింది. అక్కడే డ్యూటీ చేస్తున్న గోపాలపురం ట్రాఫిక్ కాన్స్టేబుల్ ప్రభు కు ఆ బ్యాగు దొరకగా అందులో రూ. 5 లక్షల విలువ చేసే బంగారు అభరణాలు, పట్టు చీరలు ఉన్నాయి ఇట్టి బ్యాగును కాన్స్టేబుల్ పోలీస్ స్టేషన్లో అప్పజెప్పగా ఆమె యొక్క అడ్రస్ కనుకొని ఆ బ్యాగును ఆమెకు అందజేయడం జరిగింది. కాన్స్టేబుల్ ఆ బ్యాగును తాను తీసుకొని ఉండక పోతే వేరే వాళ్ళు తీసుకొని తన బ్యాగు దొరికేది కాదు అని అన్నపూర్ణ పేర్కొన్నారు. తన విలువైన వస్తువులు తనకు పోలీసు వారు అందజేయడంతో వారికి ఆమె కృత్ఞతలు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఏసీపీ శంకర్ రాజు వెంటనే కానిస్టేబుల్ ప్రభును పిలిచి సత్కరించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ఎవరైనా డ్యూటీలో నిజాయితీని ప్రదర్శిస్తే వారికి ఎప్పుడు కూడా గుర్తింపు ఉంటుందన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ కానిస్టేబుల్ ను అభినందించారు.ఈ సన్మాన కార్యక్రంలో సైదులు, ఇన్స్పెక్టర్ గోపాలపురం,సబ్ ఇన్స్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఏ జే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ వార్త మిర్రర్ జనవరి 30

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాతాళ్ళగూడెం గ్రామానికి చెందిన అంతటి లక్ష్మమ్మ కుమార్తె అంతటి ప్రశాంతి చాలా రోజుల నుండి అనారోగ్యంతో టీ బి తో బాధపడుతున్నారువారికి సొంత ఇల్లు కూడా లేదు,అంతటి లక్ష్మమ్మ పెన్షన్ డబ్బులతో జీవనం గడుపుతున్నారు,ఈ విషయాన్ని వాట్సాప్ ద్వారా తెలుసుకున్న ఏ జే ఆర్ వెంటనే తమ టీముని పంపించి,ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,ఏ జే ఆర్ టీం సభ్యులు,గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తప్పెట్ల ప్రవీణ్ కుమార్ నూతన సంవత్సర
## కేలండర్ ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 30... ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ జేఏసీ నాయకుడు తప్పెట్ల ప్రవీణ్ కుమార్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ పాల్గొనడం జరిగింది, నెహ్రూ నాయక్ వివిధ నాయకులు పాల్గొన్నారు.



## ఓయూలో సమస్యల పరిష్కరించని
## విసీ రవీందర్ వెంటనే రాజీనామా చేయాలీ
### ఏఐఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ కౌన్సిల్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 30... ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించలేని విసి రవీందర్, ఇతర అధికారులు రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో విసీ చాంబర్ ముట్టడించి అనంతరం ధర్నా చేశారు. వైస్ ఛాన్సర్ దగ్గరకు తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరించకుండా అక్రమంగా ఏఐఎస్ఎఫ్ నేతలను అరెస్టు చేసి ఓయూ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు లెనిన్ కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో విసీ రవీందర్ నియామకం అయిన తర్వాత విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటూ అనేక విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలు తీసుకొని పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా విద్యార్థులు వారి సమస్యలను పరిష్కరించాలని అనేక వినతి పత్రాలు ఇచ్చినా కూడా సమస్యలు పరిష్కరించకుండా జాప్యం చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కావున తక్షణమే ప్రభుత్వం విసిని రీ కాల్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఓయూలో పెంచిన అన్ని కోర్స్ ఫీజులను తగ్గించాలని, సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతులలో జరిగిన అక్రమాలపై నిగ్గు తేల్చాలని, మహిళా విద్యార్థులకు రక్షణ కల్పించాలని, విద్యార్థులకు మౌనిక వసతులకు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. లేనియెడల విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని ఓయూ అధికారులను, ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కాంపల్లి కళ్యాణ్, ఆరెకంటి భగత్, అనిల్, అశ్వన్, సుశాంత్, అరుణ్, సాత్విక్, దోని, జ్ఞానేశ్వర్, గణేష్, సందీప్, అరవింద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎక్వాయిపల్లి లో ఆర్టీసీ బస్టాండ్
## పనులకు పూజ చేసిన జెడ్పిటిసి దశరథ్ నాయక్

వార్త మిర్రర్ కడ్తాల్ రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన పాలకమండలి సభ్యులను గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ సన్మానించారు. రేపటితో వారి పదవీకాలం ముగించనున్నడంతో సర్పంచ్ తో సహా పాలక మండల సభ్యులను పూలమాల శాలువాతో సన్మానించారు. తెలంగాణ ప్రభుత్వంలో నూతనంగా ఏర్పడిన కడ్తాల్ మండలం అభివృద్ధిలో దూసుకుపోయిందని అన్నారు. సమిష్టి కృషి వల్ల నూతన మండలాన్ని డెవలప్ చేసుకున్నామని తెలిపారు. అనంతరం మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు జెడ్పిటిసిని శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామంలో నిన్న సాయంత్రం మృతి చెందిన బత్తోజీ భిక్షపతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తదుపరి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్ సర్పంచులు లక్ష్మీ నరసింహ రెడ్డి సుగుణ సాయిలు రైతు కోఆర్డినేటర్ వీరయ్య ఉపసర్పంచ్లు రామకృష్ణ ముత్యాలు ఐక్యవేదిక అధ్యక్షులు రాఘవేందర్ వార్డు సభ్యులు బిసి అధ్యక్షులు వెంకటేష్ నాయకులు చందోజీ శ్రీను నాయకులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు



## ఎస్సై ని మర్యాదపూర్వకంగా
## కలిసిన మండల యూత్ కాంగ్రెస్ నాయకులు

వలిగొండ వార్త మిర్రర్ జనవరి 30యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా,పదవీ బాధ్యతలు స్వీకరించిన మహేందర్ లాల్ ని మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సన్మానించిన,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని నగేష్,పట్టణ యూత్ అధ్యక్షులు పుసుకూరి లింగస్వామి,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు శ్యామల సాయికుమార్,యూత్ నాయకులు గొలుసుల దుర్గాప్రసాద్,వినేష్, కల్మారి మధు, మైసొల్ల వేణు,పిట్టల శేఖర్,మత్స్యగిరి,మైసోల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## వలిగొండ నూతనఎస్సై కి శుభాకాంక్షలు
## తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈతాప రాములు

వలిగొండ వార్త మిర్రర్ జనవరి 30 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్ లాల్ నీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈతాపరాములు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## సీసీ కెమెరాలను ప్రారంభించిన
## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్ వార్త మిర్రర్ నారాయణ పూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ను సిఐ సోమా నర్సయ్య తో కలిసి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి . ప్రారంభించారు సీసీ కెమెరాలతో నిందితులను త్వరగా గుర్తించవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అంజి నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థన, అభ్యర్థన, నిరసన అనే ఆయుధాలతో సరికొత్త
## పోరాట మార్గాన్ని చూపిన ఆదర్శప్రాయుడు, మహాత్మా గాంధీ
## కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి ప్రార్థన అభ్యర్థన నిరసన అనే ఆయుధాలతో ప్రపంచానికి సరికొత్త పోరాట మార్గాన్ని చూపిన ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి వందనాలు తెలుపుతూ అహింస, సత్యాగ్రహదీక్షల ద్వారా స్వాతంత్ర్య సంగ్రామాన్ని ఉరకలెత్తించిన పోరాటయోధుడు. దేశం కోసం “తన జీవితాన్నే త్యాగం చేసిన” మహాత్మాగాంధీ వర్ధంతి, అమరవీరుల దినోత్సవ సందర్భంగా. ! ఘనమైనా నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి



## ప్రజలకు అధికారులకు మధ్య వారధి దిన పత్రికలు
## శ్రీమతి షేక్ యాస్మిన్ భాష జిల్లా పాలనాధికారి

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి : జనవరి 30 :

నేడు మంగళ వారం రోజున జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయములో జిల్లా పాలనాధికారి షేక్ యస్మీన్ భాష కరకమలముల చే తెలంగాణ వాణి దిన పత్రిక నూతన సంవత్సర కాలమానిని 2024 క్యాలెండర్ ఆవిష్క రణ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అధికా రులకి వారధి పత్రికలు అని ఈ తెలంగాణ వాణి పత్రిక ప్రతినిదులకి అభినందనలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా స్టాఫర్ మోహ న్ రావు మెట్ పల్లి ఆర్ సి ఇంఛార్జి నూనె ఆంజనేయులు కోరుట్ల ఆర్ సి ఇంఛార్జి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ కోరుట్ల పాత్రికేయులు జిల్లా శ్రీనివాస్ కథలాపూర్ ఆమేటి రాజేందర్ హర ఓం ప్రసాద్ లు తదితరులు పాల్గొన్నారు



## పద్మ పురస్కార గ్రహీత సోమ్లా నాయకులు సన్మానించిన మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 30.... పద్మ పురష్కార గ్రహీత సోమ్లా నాయక్ ను హబ్సిగూడలోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ రావుమర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో చేతనహరీష్, కళ్యాణ్ నాయక్, రవి, నరహరి తేజ పాల్గోన్నారు.



## బహుళ ఔషధ చికిత్సతో కుష్టువ్యాధి నిర్మూలన జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్

వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధి : జనవరి 30:కుష్టువ్యాధిని త్వరగా గుర్తించి చికిత్స మొదలుపెడితే అంగవైకల్యం రాకుండా కాపడడమే కాకుండా బహుళ ఔషధ చికిత్సతో ఈ వ్యాధి పూర్తిగా నయం చేసుకోవచ్చని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారుా జాతీయ కుష్టు నివారణ దినోత్సవాన్ని మంగళవారంజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పుప్పాల శ్రీధర్ ఆధ్వర్యంలో మోతే వాడ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు ఈసందర్భంగా డిప్యూటీ డిప్యుటీ డి ఎం హెచ్ ఓ ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి ని ప్రతి సంవత్సరం కుష్టు నివారణ దినోత్సవంగా నిర్వహించుకుంటునామని తెలిపారు ఆ రోజుల్లో సమాజంలో సోషల్ సిగ్మా ఉన్నప్పటికి గాంధీ కుష్టి వ్యాధిగ్రస్తులను సేవ చేశారని ఆయన విన్నవించారు కుష్టి వ్యాధి రాగి రంగు మచ్చలు, స్పర్శ జ్ఞానం లేని ఎరుపు రంగు మచ్చలు, మొద్దు బారిన మచ్చలు ఉన్నప్పుడే ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు త్వరగా గుర్తించి ట్రీట్మెంట్ మొదలు పెడితే అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చని సూచించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఎండిటి మాత్రలు ఉచితంగా లభించునని ఎవరికైనా శరీరం పైన మొద్దు బారిన రాగి రంగు మచ్చలు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ ను సంప్రదించాలని సూచించారు ఇట్టి ప్రోగ్రాంలోజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పుప్పాల శ్రీధర్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ స్వాతి డాక్టర్ చైతన్య రాణి డాక్టర్ సంతోష్ హిరియానాయక్ ఈ దేవ్ సింగ్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు సూపర్వైజర్లు పాల్గొన్నారు




## ఏపీజీవీబీ బ్యాంకు పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి : మేనేజర్ కిరణ్

### - ప్రభుత్వ రంగ బ్యాంకులతో ఖాతాదారులకు పూర్తి ఆర్థిక భరోసా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 30(వార్త మిర్రర్):పినపాక మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంక్ ఆవరణలో ఖాతాదారుల ఆర్థిక అక్షరాస్యతపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు నాబార్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కళాకారులు ఎడవల్లి వెంకటేశ్వరరావు వారిచే మ్యాజిక్ షో నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఖాతాదారులు పాటించవలసిన జాగ్రత్తలు, ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఉన్న పథకాల గురించి బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కిరణ్ మాట్లాడుతూ ఏపీజీవీబీ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు నగదు రహిత లావాదేవీల కై రూపే కార్డును అందించడం జరుగుతుందని దీని ద్వారా లావాదేవీలు నిర్వహించే ఖాతాదారులకు ప్రమాదవశాత్తు అనుకోని సంఘటన జరిగితే లక్ష రూపాయల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉందని, రెండు తెలుగు రాష్ట్రాలలో ఎనిమిది వందల పైచిలుకు శాఖలు కలిగి ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకు ఏపీజీవీబీ అని ,కేంద్ర ప్రభుత్వ పథకాలు అయిన ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ వంటి పథకాలను ఖాతాదారులు ఉపయోగించుకోవాలని సూచించారు .ప్రైవేటు సంస్థల మాయ మాటలను నమ్మి మోసపోకుండా పూర్తి భద్రతతో భరోసా కల్పించే ప్రభుత్వ రంగ బ్యాంకులలో తమ అమూల్యమైన నగదును పొదుపు చేసి తమ కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించడమే కాకుండా భవిష్యత్తులో ఎదురయ్యే ఆర్థిక అవసరాలను ఆనందంగా తీర్చుకునే అద్భుత అవకాశం ఉంటుందని అన్నారు. ఏపీజీవీబీ బ్యాంకుల ద్వారా వ్యవసాయ, వ్యాపార ,డ్వాక్రా లోన్లను అతి తక్కువ వడ్డీకి తీసుకొని ఖాతాదారులందరూ ఆర్థికంగా ఎదగాలని తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకుల ఆర్థిక అభివృద్ధికి సహకరించాలని ఖాతాదారులను కోరారు.



## నూతన సీఐ హెచ్ వెంకటేశ్వర్లు గారిని సన్మానించిన మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు కాకి ఈశ్వర్,లాజర్

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ జనవరి 30 : మహేశ్వరం నియోజకవర్గ కేంద్ర నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా చార్జ్ తీసుకున్న సిఐ హెచ్ వెంకటేశ్వర్లు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సన్మానించిన మహేశ్వరం కాంగ్రెస్ మండల నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్,మాజీ ఎంపిటిసి ప్రేమలత లాజర్ పాల్గొన్నారు

# నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా కొడిదల రామును ప్రకటించాలి

### యూత్ కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ వారణాసి శ్రీనివాసులు

### తెలకపల్లి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రేణు యాదవ్

నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి,వార్త మిర్రర్ జనవరి/30/24 తెలకపల్లి మండల కేంద్రంలోని నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ వారణాసి శ్రీనివాసులు మాట్లాడుతూతెలంగాణ ఉద్యమం తో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న కొడిదల రాముకు ఎస్సీ నాగర్ కర్నూలు పార్లమెంటు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ టికెట్ ఖరారు చేయాలని తెలకపల్లి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ వారణాసి శ్రీనివాసులు డిమాండ్ చేశారు.కోడిదల రాము పలు సేవా కార్యక్రమాలతో పాటు పార్టీని పార్లమెంటు పరిధిలో అధికారంలోకి తీసుకువచ్చేందుకు ఆయన నిరంతరం పని చేశారు. కరోనా కష్టకాలంలో ఎంతో ధైర్యంతో పార్టీ కండువాను భుజాన వేసుకుని చెంచుగూడాలలో చెంచు పెంటలలో ప్రజలకు పౌష్టిక ఆహారాన్ని అందించడంతోపాటు జిల్లా కేంద్రంలో విస్తృతంగా సేవలు అందించడంతోపాటు జిల్లా కేంద్రంతో పాటు అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి ప్రాంతాలలో యువజన కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేసి సొంత నిధుల ద్వారా ఆయా ప్రాంతాలలో ప్రజలకు సేవలు అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలనలో విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న తరుణంలో పెద్ద ఎత్తున యువతను చైతన్యం చేసి అనేక ఉద్యమాలు నిర్వహించడంతో పోలీసుల లాఠీలను చవిచూశారు.. పోలీసులు కోడిదల రాములు లక్ష్యంగా చేసుకొని దాడులకు దిగడంతో తీవ్ర అస్వస్థతకు గురై కొంత కాలం అనారోగ్యం పాలు కావడంతో పాటు,పోలీసుల లాఠీలకు అయిన గాయం కారణంగా వెన్నెముక సర్జరీ కూడా కావడంతో కొంత సమయం ఇంటికే పరిమితమయ్యారు. గాయం నుంచి కోలుకుని అనంతరం యువజన కాంగ్రెస్ బలోపేతంతోనే కాంగ్రెస్ పార్టీని



అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో కొందరు రాజకీయ నాయకుల కుట్రలు ఛేదించి జిల్లాలోని 20 మండలాలలో గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేసి వారందరినీ నిత్యం సమన్వయం చేసుకుంటూ నిర్వహించిన పోరాటాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ఎంతో దోహదం చేశాయి. యువజన కాంగ్రెస్ రాష్ట్ర జాతీయ నేతలతో సన్నిహిత సంబంధాలు కలిగి నిర్వహించిన ఉద్యమాలలో ఎన్నో కేసులను ఎదుర్కొన్న కొడిదల రామకు టికెట్ కేటాయిస్తే యువజన కాంగ్రెస్ ఆయన గెలుపును భుజాన వేసుకొని పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ యువకులకు పెద్ద ఎత్తున అవకాశం కల్పించాలని కోరుకుంటున్నాం. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న కొడిదల రాము, ఇంతకుముందు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా,జిల్లా యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, పార్లమెంటు ప్రధాన కార్యదర్శిగా, పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేసేందుకు యువకులను సమాయత్తం చేసేందుకు నిర్వహించిన కార్యక్రమాల వల్ల పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న కొడిదల రాముకు టికెట్ కేటాయించాలని కోరుతున్నాం.. ఈ కార్యక్రమంలో ఎండి నిసార్, ఎల్లస్వామి హనుమాన్, విక్రమ్ గౌడ్, యుగంధర్, సాయి, బంటి, భాను పాల్గొన్నారు.



## మచ్చగిరి గుట్టకు బస్సు సౌకర్యం కల్పించాలని వై జి టి మేనేజర్ కు వినతి పత్రం అందజేత

వలిగొండ వార్త మిర్రర్ జనవరి 30యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి గుట్ట వరకు బస్సు సౌకర్యం కల్పించాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిమత్స్యగిరిగుట్ట దేవస్థానం దినదిన అభివృద్ధి చెందుతూ అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారు కానీ ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక భక్తులు ముఖ్యంగా మహిళలు రావడానికి చాలా ఇబ్బందికరంగా ఉన్నది, దూర ప్రాంతాల నుంచి హైదరాబాదు నల్లగొండ ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు బస్సులు లేక భువనగిరి వలిగొండలో నిలిచిపోతున్నారు,యాదగిరిగుట్ట నుండి మచ్చగిరి గుట్ట వరకు ఒక సెటిల్ బస్సు నడపాలని మేనేజర్ ని కోరడం జరిగింది.దీనికి సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ అతి త్వరలో బస్సు సౌకర్యం కల్పించే ప్రయత్నం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు బండారినరసింహారెడ్డి,లింగయ్య యాదవ్ మాజీ మచ్చగిరి గుట్ట ధర్మకర్త,ఆవులసత్యనారాయణ వార్డు మెంబర్ జనుగలమల్లేష్,హై స్కూల్ చైర్మన్ ఆవులఅంజయ్య,ప్రైమరీ స్కూల్,చైర్మన్ పిట్టలసుధాకర్,కీర్తిశేషులు తుమ్మల నరసయ్య సేవా సమితి ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు కసరబోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసేదే పత్రిక

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, జనవరి 30.

వుదయం క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచేదే పత్రిక అని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వుదయం దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా చేతుల మీదుగా ఆవిష్కరించబడింది ఈకార్యక్రమంలో పాత్రికేయులు నంద్యాడపు శ్రీనివాస్ శికారి గోపికృష్ణ తోగిటి లక్ష్మణ్ సురేష్ లు పాల్గొన్నారు



## మహేశ్వరం శ్రీ శివగంగ ఆలయ కమిటీ చేర్మెన్ గా గద్దగుట్టి జంగయ్య ముదిరాజ్

### ఏకగ్రీవంగా ఎన్నికున్న మహేశ్వరం మండల కాంగ్రెస్ నాయకులు

మహేశ్వరం జనవరి 30 (వార్త మిర్రర్ ప్రతినిధి) : మహేశ్వరం మండల్ శ్రీ శివ గంగ ఆలయ కమిటీ చైర్మన్ గా మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ నుండి గద్ద గుట్టి జంగయ్య ముదిరాజ్ ను మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఆలయ చైర్మన్ కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం టౌన్ ప్రెసిడెంట్ అల్లే కుమారు,సీనియర్ నాయకులు పోతర్ల తిరుపతయ్య,మాజీ ఎంపిటిసి ప్రేమలత లాజర్,అల్లే భిక్షపతి,మోదీని విజయ్ కుమార్, మంత్రి అంజయ్య,గద్ద గుట్టి హరిక్రిష్ణ, మహ్మద్ ఈర్షద్,ఆశన్న గారి శివ కుమార్,ఓగ్గు శ్రీకాంత్,యం శ్రీను,కాకి శివ రాం కృష్ణ,చెప్పంగి ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్లు తదితరులు జంగయ్య కు శుభాకాంక్షలు తెలిపారు



## ఐ ఎన్ టి యు సి అనుభంధం సంగం లో కాంట్రాక్ట్ కార్మికుల చేరిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 30(వార్త మిర్రర్): తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్-327 (ఐ ఎన్ టి యు సి అనుబంధ సంస్థ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిటిపిస్ లో పని చేస్తున్న వివిధ కంపెనీల కార్మికులు బిటిపిస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ లో జాయిన్ అవ్వడం జరిగింది వారికి తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్-327 (ఐ ఎన్ టి యు సి అనుబంధ సంస్థ) రాష్ట్ర నాయకులు బానోత్ క్రిష్ణ నాయక్ కండువా కప్పి వారిని యూనియన్ లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులకు అండగా ఉంటామని,కార్మికుల సమస్యల పై రాజీలేని పోరాటం చేస్తామని వారికి ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని,కార్మికులకు ఏటువంటి సమస్య వచ్చిన ఐ ఎన్ టి యు సి నాయకుల దృష్టికి తీసుకొని రావాలని వాటి పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ఎంప్లాయిస్, యూనియన్ నాయకులు ఎండీ. కిమత్ మియా, సుధాకర్,శంకర్,పద్మారావు,ధనలక్ష్మి, కాంట్రాక్ట్ కార్మికుల నాయకులు షేక్ ఆసిఫ్ పాషా, గాదె శేషగిరి రావు, వెన్నమల్ల సామ్రాజ్యం, రవీందర్, పీర,సాంబశివరావు, క్రిష్ణ,చాంద్ పాషా,రాము, కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజలకి అధికారులకు వారధి తెలంగాణ వాణి శ్రీమతి షేక్ యాస్మిన్ భాష జిల్లా పాలనాధికారి

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, జనవరి 30. మంగళ వారం రోజున జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయములో జిల్లా పాలనాధికారి శ్రీమతి షేక్ యస్మీన్ భాష కరకమలముల చే తెలంగాణ వాణి దిన పత్రిక నూతన సంవత్సర కాలమానిని 2024 ( క్యాలెండర్ ) ఆవిష్క రణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకి అధికా రులకి వారధి పత్రికలు అని ఈ తెలంగాణ వాణి పత్రిక ప్రతినిదులకి అభినందనలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా స్టాఫర్ మోహా న్ రావు మెట్ పల్లి ఆర్ సి ఇంఛార్జి నూనె ఆంజనేయులు కోరుట్ల ఆర్ సి ఇంఛార్జి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్, కోరుట్ల పాత్రికేయులు జిల్లా శ్రీనివాస్ కథలాపూర్ ఆమేటి రాజేందర్, హర ఓం ప్రసాద్ లు తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్ల లో గాంధీ వర్ధంతి 76వ వేడుకలు

కోరుట్ల,వార్త మిర్రర్ ప్రతినిధి, జనవరి 30. గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం కోరుట్ల ముత్యాల వాడ దగ్గర వాసవి వనిత క్లబ్, వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతర%శీ% మున్సిపల్ కార్మికులను శాలువాతో సత్కరించి చీరలు బహుకరించారు. క్లబ్ అధ్యక్షులు నీలి శ్రీనివాస్ గాంధీ గురించీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనకై నాటి ప్రముఖ స్వాతంత్ర్య యోధులైన గోఖలే, తిలక్, మొదలైన వారితో ఉద్యమ%శీ% ఆరంభించాడు. సహాయ నిరాకరణ, విదేశీ వస్త్ర బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలు నిర్వహించి ఎన్నో, మార్లు జైలుకెళ్లారని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి సీనియర్ సిటిజన్ క్లబ్ అధ్యక్షులు నీలి శ్రీనివాస్, కార్యదర్శి కొత్త విద్యాసాగర్, కోశాధికారి శక్కరి వెంకటేశ్వర్ మరియు సభ్యులు ఎం. ఎస్. ఎన్. మూర్తి పాల్గొన్నారు.

## నిజాం షుగర్స్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ సిఫార్సుల కమిటీ ఏర్పాటు పట్ల తెలంగాణ రైతు ఐక్యవేదిక హర్షం



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, జనవరి 30. మూతపడిన నిజాం షుగర్స్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు కమిటీని ఏర్పాటు చేయడం పట్ల తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు . తొమ్మిదేళ్ళ క్రితం బోధన్ (నిజామాబాద్ జిల్లా) , ముత్యంపేట (జగిత్యాల జిల్లా) , ముంభోజిపల్లి (మెదక్ జిల్లా) లలోని షుగర్ ఫ్యాక్టరీలను మూసివేశారని తెలిపారు . మూసివేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించాలని కోరుతూ ధర్నాలు , రాస్తారోకో పాదయాత్ర , అసెంబ్లీ ముట్టడి వంటి ఆందోళన కార్యక్రమాలను రైతులు చేపట్టారన్నారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్ గా , రాష్ట్ర వైద్య ,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కో- చైర్మన్ గా , సభ్యులుగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి , బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి , మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు , మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ లను సభ్యులుగా నియమిస్తూ సిఫార్సు కమిటీని వేయడం శుభపరిణామమన్నారు నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తే చెరుకు పంటను సాగు చేసే రైతులకు గిట్టుబాటు అవడంతో పాటు రవాణా భారం తగ్గి ఎంతో మేలు చేకూరుతుందన్నారు . కమిటీ త్వరగా నిజాం షుగర్ ఫ్యాక్టరీలను అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి ఫ్యాక్టరీలను తెరిపించేందుకు కృషి చేస్తుందనే ఆశాభావాన్ని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి వ్యక్తం చేశారు .




## ఫిబ్రవరి 2న చలో సాగర్ ఎడమ కాలుకు నీటిని విడుదల చేయాలని ఎస్ ఈ కార్యాలయం ముందు ధర్నా

మిర్యాలగూడ, జనవరి( వార్త మిర్రర్)

నాగార్జునసాగర్ ఎడమ కాలవకు నీటిని విడుదల చేయాలని కోరుతూ ఫిబ్రవరి 2న చలో సాగర్ కార్యక్రమం చేపట్టినట్లు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ నియోజవర్గాలలో బోర్లు బావుల కింద సుమారు 30% వరి పంట సాగు చేశారని తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వల్ల బోర్లు బావులు ఎండిపోతున్నాయని, దాని ఫలితంగా చేతికి వచ్చిన వరి పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు నీటి నిల్వను బట్టి ఎడమ కాలుకు నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని ఎస్ఎల్బీసీ వరద కాలువకు నీళ్లు ఇవ్వాలన్నారు. భవిష్యత్తు అవసరాల రిత్యా ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ముందుగా ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి చెరువులు కుంటల నింపి భూగర్భ జలాలు పెంపొందించాలన్నారు. దాంతో పంట పొలాలు చేతికి వస్తాయని చెప్పారు. ప్రస్తుతం నీటి విడుదల కాకపోతే పంటలు ఎండిపోయి భవిష్యత్తులో కరువు ఏర్పడుతుందని దాని ఫలితంగా కార్మికులకు ఉపాధి కరువై రైస్ మిల్లులు మూతపడతాయని, బియ్యం ధరలు కూడా పెరుగుతాయని చెప్పారు. భవిష్యత్తులో సాగు తాగునీటి సమస్య ఏర్పడుతుందని అలా కాకుండా ఉండేందుకు ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి ఆల్మట్టి ద్వారా నీటిని తెప్పించుకొని ఎడమ కాలువ నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని కోరారు. నీటి విడుదల కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమం నిర్వహించామని ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి కూడా తీసుకెళ్లామని గుర్తు చేశారు. జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు నీటి విడుదలపై ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. దీనికోసం ఫిబ్రవరి 2న చలో సాగర్ చేపట్టినామని ఉమ్మడి నల్గొండ జిల్లా లోని ఆయకట్టు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎస్ ఈ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు నూకల జగదీష్ చంద్ర, రాగిరెడ్డి మంగారెడ్డి, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, వినోద్ నాయక్, సత్యనారాయణ రావు, పగిడోజు రామ్మూర్తి, పాపా నాయక్, సైదులు, గుణగంటి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## గోసల గొంతుక మూగబోయింది ప్రజా కవి గద్దర్ జయంతి వేళ కవితా

వార్త మిర్రర్ ప్రతినిధి, మందమర్రి

కవులు ఎందరో అయినా.... గాయకులు మరెందరో అయినా.... ఆ కవి హృదయం ఆకలిని తడుముతుంది. ఆకవి అక్షరం పేదరికం వెతుకుతుంది.ఆ గానం కుల వివక్షతను కడిగేస్తుంది.ఆ శబ్దం కోట్ల జనంలో చైతన్యం రగిలిస్తుంది. ఆయన ఆట బానిస జీవితాలను నిద్ర లేపుతుంది.తనువును తూటాలు చీల్చినా.... ఆ తణువున తూటా నిలిచినాఆ గానం అసమానతలను పాడుతుంది. నిర్బంధాన్ని నిలదీస్తుంది. గోసల గొంతుకై ప్రశ్నిస్తుంది. అలలా జాలువారే ఆయనఅక్షరాలు పేదల బతుకుల ఎత్తు పల్లాలను చూపుతుంది. ఆ కవి హృదయానికి ఎందరో ప్రేమికులు. ఆ గాయక గానానికి ఎందరో ప్రియులు. అందుకేనేమో ఆయన పాటంటే పరుగెత్తె వారు జనం. అందుకే నేమో ఆయనను అమితంగా ప్రేమించేవారు జనం. పేదల గోసలు పాడిన ఆ గొంతుక మూగబోయ ంది. పా టల పరి మిళం జల్లిన ఆ వృక్షం నేలకోరిగింది. తాడిత పీడిత ఆ జన గొంతుక జీర బోయింది. ఉద్యమానికి ఊపిరి పోసిన ఆ గానం ఊపిరిడిచింది. ఆకలి భాధలను అక్షరమై చాటే ఆ కవి హృదయం ఆగిపోయింది. ఆ తనువు నేలమ్మ ఒడినా నిద్ర బోతుంది.ఆ జన హృదయ కవి ఇపుడు మనందరి మధ్యలో లేడు. కానీ ఆయన చల్లిన అక్షరాలు మొలకెత్తు తున్నాయి. గానమై పాడు తున్నాయి... ఆయన ఆశయమై గొంతెత్తు తున్నాయి ఆయన యాక్టర్ కాదు.ఆయన నాయకుడు కాదుకానీ.. ఆయన అంతిమ యాత్రలో బండే నుక బండి కట్టి అన్నట్లుగా లక్షల జనం ఆయన తణువెంట నడిచారు. కన్నీళ్ళు పెట్టారు. అందుకేనేమో ఆయనను ప్రజాయుద్ధ నౌక అని పిలుస్తున్నారు.అందుకే నేమో ఆయన ఈ శతాబ్ధపు యుగ పురుశుడయ్యాడు. మూగబోయిన గొంతులోరాగమెవరు తీసేదరో. జీర బోయిన గొంతులో జీవమెవరు పోసేదరో. జానపద జీవ కణం లో జీవాక్షా రాలెవరోనని..... భావి తర కళా కిరణాలకు ప్రశ్నలు సంధించాడు.ఆయన రూపాన్ని చూడలేమేమో కానీ... గాన రూపమై మన మధ్యలో కదలాడుతూనే ఉన్నాడు. ఆయనే మనందరి అన్న మన గద్ధరన్న మరణానంతర తొలి జయంతి జరుపుకుంటున్నవేళ ఘన నీరాజనాలతో పేదల గోసల గానమా. జోహార్... జోహార్ విత్తనాల శ్రీనివాస్...జర్నలిస్ట్ మందమర్రి

## ప్రతి ఒక్కరు గాంధీజీ ఆశయాలను కొనసాగించాలి



మందమర్రి జనవరి 30: వార్త మిర్రర్ ప్రతినిధి దేశంలో గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం రావాలంటే ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోత్కు సుదర్శన్ తెలిపారు.పట్టణంలోని పాతబస్టాండ్ అంగడి బజార్ లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద మంగళవారం గాంధీజీ 76వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సుదర్శన్ మాట్లాడుతూ, ఆంగ్లేయుల పాలన నుండి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన నాయకుల్లో గాంధీజీ అగ్రగణ్యుడని, దేశం కోసం ఏన లేని పోరాటం చేశారని తెలిపారు. శాంతి,అహింసలే ఆయన నమ్మే ఆయుధాలని, అహింసో పరమో ధర్మః అని ప్రతి ప్రాణి పట్ల ప్రేమానురాలు పెంపొందించుకోవాలని సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి జమీల్,నాయకులు బుర్ర ఆంజనేయులు గౌడ్,కనకం రాజు,అల్లం శంకర్,కడలి శ్రీనివాస్,జమాల్పూర్ నర్సోజి,రెడ్డి ఐలయ్య,రావుల శ్రీనివాస్, రంజిత్ గౌడ్, రాచర్ల గణేష్,మహిళా నాయకురాలు లక్ష్మి,రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్బంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిధి జనవరి 30 : మహేశ్వరం నియోజకవర్గము మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందనం చెరువు కట్ట వద్ద జాతీపిత మహాత్మ గాంధీ గారి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అహింసావాదంతో దేశానికి స్వేచ్ఛ వాయువులు అందించిన జాతీపిత మహాత్మ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలో మంగళవారం నాడు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి,కందుకూరు జడ్పీటీసీ జంగారెడ్డి,పార్టీ అధ్యక్షులు కామేష్ రెడ్డి,కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని సాధిద్దాం

మందమర్రి జనవరి 30: వార్త మిర్రర్ ప్రతినిధి కుష్టు వ్యాధిపై అవగాహన పెంచుకొని, వ్యాధిగ్రస్తులు సరైన చికిత్స పొందుతూ, కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని సాధిద్దామని పట్టణ వైద్యాధికారి డాక్టర్ రమేష్ పిలుపునిచ్చారు.మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండలంలోని అందుగులపేట గ్రామపంచాయతీలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపిపి గుర్రం మంగా శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పట్టణ వైద్యాధికారి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, మైకో బ్యాక్టీరియా లేప్రే వచ్చే వ్యాధి కుష్టు వ్యాధి అని, ఇది అంటువ్యాధి కాదని,చర్మానికి, నరులకు నరాలకు సోకుతుందని వివరించారు. కుష్టి వ్యాధి చాలా నెమ్మదిగా పెరిగి, వ్యాధి లక్షణాలు బహిర్గతం కావడానికి సగటున మూడు నుంచి ఐదు సంవత్సరాల సమయం పడుతుందని, ఇది ఎవరికైనా రావచ్చని, ఇటువంటి లింగ భేదం ఉండదన్నారు, శాపం పాపం తో కుష్టు వ్యాధి సోకదామని తెలిపారు. బహుళ ఔషధ చికిత్సతో 6 నుండి 12 నెలల్లో వ్యాధి నయమవుతుందన్నారు.మండలంలో 8 మంది ఈ వ్యాధి కలిగి ఉండి, చికిత్స పొందుతున్నారని తెలిపారు. అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ఎల్ రాజకుమార్, మండల జడ్పిటిసి వేల్పుల రవి గ్రామ సర్పంచ్ తిరుపతిరెడ్డి, డిపిఎమ్ఓ శివకుమార్, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, కే గంగాధర్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్, ఏఎన్ఎం లు సంధ్యారాణి అసిస్టెంట్ మధుసూదన్, కార్యదర్శి నరేష్, ఆశా కార్యకర్త శంకరమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మానవ హక్కుల సమాచార హక్కు చట్టాలను వెంటనే నియమించాలి

### రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ హెచ్ఆర్ సి సంస్థ విజ్ఞప్తి

వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధి: జనవరి 30:

తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సమాచార హక్కు కమీషన్ లను వెంటనే నియమించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళ వారం హైదరాబాదులోని తెలంగాణ ప్రజాభవన్ ప్రజావాణి కార్యక్రమంలో విజ్ఞప్తి చేశారుజగిత్యాల జిల్లా కమిటి వారంతా రాష్ట్ర అధ్యక్షులతో కలిసి వెళ్ళి ముఖ్యమంత్రి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు ఈ రెండు కమీషన్ లు లేక రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు వేలాదిగా పిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు అనంతరం హైకోర్టు రిటైర్డ్ జడ్జ్, తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ మాజీ చైర్మన్ జస్టిస్ చంద్రయ్యా ను కూడా వారు కలసి శాలువాతో సత్కరించి వారి సేవల పట్ల కృతజ్ఞతలు తెలిపారు త్వరలో నిర్వహించనున్న నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర స్థాయి సర్వ సభ్య సమావేశం నకు జస్టిస్ చంద్రయ్యా ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలిపెల్లి గంగా ప్రసాద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ప్రకాష్ హైదరాబాద్ గ్రేటర్ చైర్మన్ ఆర్ కె ప్రసాద్ జగిత్యాల జిల్లా చైర్మన్ నక్క గంగారాం జిల్లా మహిళా చైర్మన్ పాత రాణి కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## గాంధీజీ బాటలో పయనించాలి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు



మందమర్రి జనవరి 30: వార్త మిర్రర్ ప్రతినిధి సత్యం, అహింసా మార్గాలను గాంధీజీ సూచిస్తూ, వాటి బాటలోనే పయనించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారని, గాంధీజీ చూపిన మార్గాలలో ప్రతి ఒక్కరూ పయనించాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు సూచించారు.మంగళవారం మహాత్మా గాంధీ 76వ వర్ధంతిని కార్యక్రమాన్ని పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా మాహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రాలు అందించిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ లు ఏ రాణి, వి ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ లు ఎండి జాఫర్ అహ్మద్,వార్డు అధికారులు బిక్షపతి, రాజన్న, ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏనుగు రఘురాం, డేటా ప్రాసెసింగ్ అధికారి బొల్లు శ్యాంబాబు,సిస్టం మేనేజర్ ఏ శిరీష్,పబ్లిక్ హెల్త్ వర్కర్లు అరుణ,సిబ్బంది భాను, అవునూరి శంకర్, చిప్పకుర్తి గట్టయ్య మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## టీ ఆర్ఎస్ పార్టీ నుండి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరిక

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి జనవరి 30.

కాంగ్రెస్ పార్టీ సి ఏం రేవంత్ రెడ్డి ఆరుగారింటిలను అమలు చేయడంలో మరియు వారి పథకాలకు అభివృద్ధికి ఆకర్షితులై ధర్మారం టిఆర్ఎస్ నాయకులు మార్గం ప్రతాపరెడ్డి గారు, ధర్మారం టిఆర్ఎస్ నాయకులు వార్డ్ మెంబర్ పుంద్ర విజయ్ గారు, కోరుట్ల బిజెపి నాయకులు రాధారపు మహేష్ మరియు వారి అనుచరులు శీలం వేణు గోపాల్ ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ జువ్వాడి నరసింగరావు, మరియు జువాడి కృష్ణారావు, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎంఏ నయీం సెక్రటరీ మేకల నరసయ్య జాయింట్ సెక్రెటరీ ఏంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్ కౌన్సిలర్లు ఏంబేరి నాగభూషణం, పట్టణ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, మాదాపూర్ మాజీ ఎంపిటిసి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు



## దళిత, క్రైస్తవ దండోరా 17 పార్లమెంట్ స్థానాలకు పోటీచేస్తుంది

### జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 30... ఏప్రిల్ లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో 17 పార్లమెంట్ స్థానాలకు దళిత క్రైస్తవ దండోరా అభ్యర్థులు పోటీచేస్తారని జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ తెలిపారు.మంగళవారం తార్నాక లోని తన కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ గా మామిడి శామ్యూల్ కు నియామక పత్రము అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే దక్షిణ జనతా పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు అయన ప్రకటించారు. ఈ కార్యక్రమం లో పూలే అంబేద్కర్ జాతర ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బోయిపల్లి నర్సింహాలు, జనరల్ సెక్రటరీ ఎస్ బాలరాజు, మేఫ్ జాతీయ నాయకులు ఇనుముల వెంకటస్వామి పాల్గొన్నారు.




## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థిని

కోరుట్ల, వార్త మిర్రర్ ప్రతినిధి, జనవరి 30.

జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో కేపీఎస్ విద్యార్థిని పూజిత ప్రథమ స్థానంలో నిలిచింది. మరియు భద్రాది కొత్తగూడెం లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా టీమ్ ను ఎంపిక చేయడానికి ఈనెల 30న మెట్పల్లి పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ స్కూల్ విద్యార్థులు పాల్గొనగా అండర్-10 విభాగంలో కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థిని కోట పూజిత ఐధవ తరగతి విద్యార్థిని లాంగ్ జంప్ లో మొదటి స్థానం కైవసం చేసుకుంది. మొదటి స్థానం కైవసం చేసుకున్న పూజితను జగిత్యాల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సర్టిఫికెట్ మెడల్ తో సత్కరిం చారు. కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్, పిటి శంకర్, అధ్యాపక బృందం అభినందించారు. విద్యార్థులు అకాడమిక్స్ తో పాటు ఆటలలో కూడా ప్రతిభ కనబరిచి వివిధ విభాగాల్లో రాష్ట్రస్థాయి పోటీలకు సెలెక్ట్ అవడం గర్వకారణంగా ఉందని స్కూల్ ప్రిన్సిపాల్ గుజ్జేటి వెంకటేష్ తెలియజేశారు.



## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిది జనవరి 30 నిజాం షుగర్ ఫ్యాక్టరీని పున ప్రారంభించడానికి కమిటీని ఏర్పాటు చేయడం పట్ల రాయికల్ పట్టణం శివాజీ బొమ్మ దగ్గర సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు.

## కాంగ్రెస్ దళిత విభాగం సీనియర్ వైస్ చైర్మన్ రమేష్ బాబు అచ్యుత



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 30... అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దళిత విభాగం రాష్ట్ర సీనియర్ వైస్ చైర్మెన్ గా అచ్యుత రమేష్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ ఎస్సీ డిపార్టుమెంట్ చైర్మెన్ రాజేష్ లిలోథియా, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ డిపార్టుమెంట్ నేషనల్ కోఆర్డినేటర్ కొప్పుల రాజు ఆదేశాల మేరకు నియామకప ఉత్తర్వులను మంగళవారం జారీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం గ్రేటర్ అధ్యక్షుడిగా ఉన్న తనను రాష్ట్ర సీనియర్ వైస్ చైర్మెన్ గా నియమించడానికి సహకరించిన రాష్ట్ర దళిత విభాగం అధ్యక్షులు నగరిగారి ప్రీతంకు, సీఎం రేవంత్ రెడ్డి, ఇంచార్జి దీపాదాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.



## లక్ష్మి పూర్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జెడ్పీ చైర్మన్

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: జనవరి 30:రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిదులు 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3లక్షల50వేల తో నిర్మించనున్న ప్రహరీ గోడకు, సీ డీ పీ నిదులు 6 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి గంగమ్మ ఆలయం వద్ద సీ డీ పీ డీఎంఎఫ్టీ నిదులు 7 లక్షలతో బతుకమ్మ ఘాట్,సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జెడ్పీ చైర్మన్ దావా వసంత ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుకు జాన్ ఎంపీటీసీ సునీత లక్ష్మణ్ ఉప సర్పంచ్ రఘు మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం గ్రామ శాఖ అధ్యక్షులు సత్తి రెడ్డి,ఆత్మ ఛైర్మెన్ రాజీ రెడ్డి ఎంపిడిఓ రాజేశ్వరి నాయకులు చంద్ర రెడ్డి పురిపాటి రాజిరెడ్డి రాజేష్ సత్యం రమేష్ నరేందర్ వినీత్ రవి మనోహర్ సర్పంచ్ లు గోడిసెల గంగాధర్ బొడ్డు దామోదర్ మహేశ్వర రావు రజిత శేకర్ ఎ ఈ రాజ మల్లయ్య ఎంపిఓ రవి బాబు గ్రామ నాయకులు వార్డు సభ్యులు గ్రామ మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## చలికాలం.. పిల్లల రక్షణపై మెగా హాస్పిటల్ డా. చైతన్య రెడ్డి సూచనలు



శంకర్‌పల్లి: జనవరి 30: (వార్త మిర్రర్ న్యూస్): చలికాలం వేళ పిల్లల చుట్టూ వాతావరణం వెచ్చగా ఉండేలా చూసుకోవాలని శంకర్‌పల్లి పట్టణ పరిధిలోని మెగా హాస్పిటల్ గైనకాలజిస్ట్ డా. చైతన్య రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డా. చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. కిటికీలు, తలుపులు తెరిచి పెట్టడం, బయట పిల్లలను తిప్పడం లాంటివి చేయొద్దని అన్నారు. ముఖ్యంగా చంటి పిల్లల పట్ల మదర్ కేరింగ్ అవసరం అన్నారు. తల్లి తన శిశువును ఛాతిపై పడుకోబెట్టుకోవడం ద్వారా తల్లి ఉష్ణోగ్రతలు పిల్లలని కాపాడతాయని పేర్కొన్నారు.తల్లిపాలను సక్రమంగా అందించాలని డా. చైతన్య రెడ్డి తెలిపారు.



## తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ రజక వృత్తిదారుల సంఘం మండల కన్వీనర్- రాచకొండ రమేష్ బాబు

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ : నారాయణపుర్ మండల కేంద్రంలోని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను రజక వృత్తిదారుల సంఘం మండల కన్వీనర్ రాచకొండ రమేష్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రజక వృత్తిదారులు ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మన రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని రజకులు ఎన్నో ఎళ్లుగా నిర్లక్ష్యానికి గురవుతున్నారని వెట్టిచాకిరి చేస్తున్నారని కావున రజకులు అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్ లోవెయ్యి కోట్లు రూపాయలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా విద్య ఉద్యోగ రంగాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు %డ%శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం అధ్యక్షులు ఉప్పల వెంకటేష్, రజక సంఘం గౌరవ సలహాదారు ఉప్పల ఆంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,మాజీ వార్డ్ మెంబర్ ఉప్పల శ్రీను, రజక సంఘం మండల నాయకులు ఉప్పల రాజయ్య, ఏపూరి గోపాలు,పున్నం రాములు, పొట్లచెరువు



## శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ ను సన్మానించిన గోపులారం సర్పంచ్ శ్రీనివాస్

శంకర్‌పల్లి: జనవరి 30: (వార్త మిర్రర్ న్యూస్ ): గణతంత్ర దినోత్సవం రోజున శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ కు జిల్లా ఉత్తమ అవార్డు రావడం జరిగింది. మంగళవారం జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, అధికార ప్రతినిధి, శంకర్‌పల్లి మండల గోపులారం గ్రామ సర్పంచ్ పొడువు శ్రీనివాస్ ఎండిఓ కార్యాలయంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎండిఓ వెంకయ్య గౌడ్ మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఓ ఆర్డి గీతారెడ్డి, అధికారి రవీందర్ ఉన్నారు.



## కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 30

రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో మంగళవారం ఏఎన్ఎం హేమలత, ఆశా కార్యకర్తలు తులసి, మమత, శంకరమ్మ,గంగా కుష్టు వ్యాధి, నివారణ పై అవగాహన కల్పించారు.అనంతరం గ్రామస్తులతో కుష్టి వ్యాధి అవగాహనకు సంబంధించిన ప్రతిజ్ఞ చేపించారు.రాయికల్ మండలం వీరాపూర్, రామాజీపేట గ్రామంలో గ్రామస్తులతో కుష్టి వ్యాధి అవగాహన సంబంధించిన కుష్టి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపరాదని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వీరాపూర్ సర్పంచ్ నీలి మల్లయ్య, కిషన్ రావు, బొలిశెట్టి గంగారాం, స్వామి రెడ్డి,ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలవేసీ ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే

కాప్రా,వార్త మిర్రర్,జనవరి30:కాప్రా సర్కిల్ కార్యాలయంలో జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్బముగా మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లడుతూ జాతిపిత మహాత్మా గాంధీ అహింసా,సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛా,స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు అని,సర్వజన హితం నామతం అని,అంటరానితనాన్ని,అంత:కలహాలను అంతం చేసేందుకు నా ఆయువు అంకితం అని చెప్పిన మహెూన్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు.నిత్యం అహింసాయుత మార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడన్నారు.అదే మార్గంలో భారతావనికి స్వాతంత్ర్యం సంపాదించిన మహనీయుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు స్వర్ణ రాజ శివమణి,శిరీష సోమశేకర్ రెడ్డి,ప్రభుదాస్,దేవేందర్ రెడ్డి,కొత్త రామారావు,దన్ పాల్ రెడ్డి,పావనీ,నాయకులు పాల్గొన్నారు.



## రక్షణకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం కేహెచ్ఎన్ గుప్తా

మందమర్రి జనవరి 30: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణిలో సర్ఫేస్ నుండి మొదలుకొని భూగర్భంలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ రక్షణకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని,ఈ విషయాన్ని మర్చిపోవద్దని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం కేహెచ్ఎన్ గుప్తా తెలిపారు. మంగళవారం ఏరియాలోని కేకే 5 గనిపై నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. ప్రమాదాలు లేని సింగరేణే లక్ష్యంగా ప్రతి ఒక్కరు విధిగా రక్షణ సూత్రాలు పాటిస్తూ, పని చేయాలని సూచించారు.విధులు నిర్వహించేటప్పుడు తొందరపాటు చర్యలు ప్రమాదాలకు తావిస్తాయని, ఆలోచనతో పని చేయడంతో ప్రమాదాలు జరగమని తెలిపారు. విధులు నిర్వహించేటప్పుడు వేరే ఆలోచన పెట్టుకోవద్దని, ఏకాగ్రతతోనే పనిచేయడంతో మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఇటీవల కాలంలో చాలా మంది కార్మికులు తొందర తొందరగా విధులు ముగించుకొని, పైకి వెళ్లాలనే యోచనలో అనుకొని ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. సంస్థ అభివృద్ధి తోపాటు దేశ ప్రగతికి పాడుతున్న కార్మికుల రక్షణకే యాజమాన్యం మొదటి ప్రాధాన్యత ఇస్తూ పకడ్బందీ రక్షణ చర్యలు చేపడుతుందని వివరించారు. పని స్థలాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నా,రూఫ్ కండిషన్ తోపాటు సైడ్ పిల్లర్లు బాగా లేకపోయినా ముందుగా రక్షణ చర్యలు చేపట్టి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఆ తర్వాతనే విధులు నిర్వహించాలని సూచించారు. అధికారులు,కార్మికులు అనే తేడా లేకుండా అందరూ రక్షణ సూత్రాలు పాటిస్తూ, పరస్పరం సహకరించుకోవడం వల్లనే సంస్థ ప్రగతి పథంలో పయనిస్తుందని తెలిపారు.ప్రతి ఉద్యోగి తన ఇంటికి ఆయనే పెద్ద దిక్కు అని, అతనిపై కుటుంబం ఆధారపడి ఉంటుందని,దీని దృష్టిలో పెట్టుకొని రక్షణ తోపాటు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తే ప్రమాదాలు సంభవించవని తెలిపారు. కార్మికులు ఉత్పత్తి ఉత్పాదకత పెంపుదల తోపాటు ప్రమాదరహిత సంస్థగా సింగరేణి నిలిచేలా, పని నైపుణ్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, గని మేనేజర్ భూశంకరయ్య, గని రక్షణ అధికారి రమేష్, సంక్షేమ అధికారి కార్తీక్,డిప్యూటీ మేనేజర్ జశ్వంత్,ఏఐటీయూసి నాయకులు కంది శ్రీనివాస్,గాండ్ల సంపత్ లు పాల్గొన్నారు.



## త్వరలో సిఎంపిఎఫ్ అన్ లైన్ సేవలు

మందమర్రి ఈ30: వార్త మిర్రర్ ప్రతినిధి కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్(సిఎంపిఎఫ్) భవిష్యనిధి అన్ లైన్ సెకండ్ ఫేస్ జనవరి 31,2024 నుండి ప్రారంభమై,త్వరలోనే పూర్తిస్థాయిలో అన్ లైన్ అమలు చేయుటకు కృషి చేస్తామని భారతీయ మజ్దూర్ సంఘ్(బిఎంఎస్) బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్,సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యుడు కొత్త కాపు లక్ష్మారెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,బిఎంఎస్ చేసిన కృషి, నిరంతర పోరాట ఫలితంగా త్వరలోనే ఫిబ్రవరి మాసంలో సీఎం పిఎఫ్ సేవలు కార్మికులకు ఆన్లైన్లో అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు.బొగ్గు గని కార్మికుల భవిష్య నిధి భద్రంగా ఉండడం కోసం బిఎంఎస్ చేసిన కృషి ఫలితంగా, అవినీతికి తావు లేకుండా, నిధుల మళ్లింపుకు అవకాశం లేకుండా, ప్రతీ కార్మికుడు,కార్మికుని కుటుంబ సభ్యులకు ఆన్ లైన్ పద్ధతిలో తెలుసుకొనుటకు అవకాశం కల్పిస్తున్న బిఎంఎస్ కృషిని కార్మికులు గమనించాలని కోరారు. భవిష్యనిధి ఇతర సంస్థలలో పెట్టుబడుల రూపంలో పెట్టాలని ఆలోచన విధానం భద్రత లేకుండా, అవినీతి కుంభకోణాలకు పాల్పడిన దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ నుండి రావలసిన సొమ్మును తిరిగి సీఎంపిఎఫ్ ట్రస్టీ జమ చేయుటకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్)అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, కేంద్ర ఉపాధ్యక్షులు కారంపూడి శ్రీనివాసరాజు,డొనికెల రమేష్, చేట్టి వీరన్నలు పాల్గొన్నారు.



## నూతన సిఐ లను మర్యాదపూర్వకంగా కలిసిన మసనం శ్రీను

చౌటుప్పల్, వార్త మిర్రర్ :చౌటుప్పల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన అశోక్ రెడ్డి ని, సర్కిల్ సిఐ గా బాధ్యతలు చేపట్టిన రాములు ను మంగళవారం చౌటుప్పల్ మొట్టమొదటి సర్పంచ్ అయినటువంటి మసనం లక్ష్మయ్య వారి మనవడు మసనం శ్రీను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సిఐ అశోక్ రెడ్డి, సర్కిల్ సిఐ రాములు కు పుష్పగుచం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోడి కృష్ణ, పాల్గొన్నారు.,




## అంకితభావంతో సింగరేణిని ముందుకు తీసుకోవాలి ఏరియా జిఎం ఏ మనోహర్

మందమర్రి జనవరి 30: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణిలో పనిచేసే ఉద్యోగులందరూ అంకితభావంతో, సమిష్టితో నాణ్యమైన ఉత్పత్తి ఉత్పాదికతలు పెంచుకుంటూ సింగరేణిని ముందుకు తీసుకుపోవాలని ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు. ఏరియాలోని ఇల్లందు క్లబ్బులో మంగళవారం సింగరేణి కార్పొరేట్ ఆదేశానుసారం సింగరేణి సంస్థ మన గని మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం నిర్వహించగా,ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో సంస్థ అభివృద్ధికి, ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి తీసుకోవలసిన చర్యలు,అదేవిధంగా అధికారుల దగ్గర నుండి సంస్థకు అభివృద్ధి చేయవలసిన వివిధ రకాల కార్యక్రమాలు తదితర అంశాలపై అన్ని విభాగాల అధికారుల నుండి అధిప్రాయాలను సేకరించనున్నామని తెలిపారు. అన్ని గనులపై ఫిబ్రవరి 5 నుండి 11 వరకు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఈ అండ్ ఎం ఏజిఎం నాగరాజు, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు,సింగరేణి అధికారుల సంఘం(సిఎంఓఏఐ) ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్,డివైసిఎంఓ డాక్టర్ ఉష, ఐఇడి డిజిఎం రాజన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియాలోని అన్ని గనుల, విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## గ్రామ స్వరాజ్యమే దేశ ప్రగతికి మూలం అన్న గాంధీ ఆశయాలను నెరవేరుస్తాం,లి ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జనవరి 30:-( వార్త మిర్రర్) అహింస, సత్యా గ్రహం అనే ఆయుధంతో స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుకు నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మునిసిపల్ చైర్మన్ తిరు నగర్ భార్గవ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, సీనియర్ నాయకులు పైడిమరి నర్సింహారావు, బ్లాక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, బసవయ్య గౌడ, చాంద్ పాషాలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకొని రావాలని గొప్ప విలువలతో కూడిన ఉద్యమం నడిపి మనకి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన గొప్ప మహా నేత మహాత్మా గాంధీ స్ఫూర్తి, వారి ఆలోచనలను భావితరాలకు చాటిచెప్పాల్సిన బాధ్యత మనందరి మీద ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఎంపీటిసిల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, మిల్లర్స్ అధ్యక్షులు గోర్ శ్రీనివాస్, ఆర్య వైశ్య సంఘం నాయకులు తెడ్ల జవహర్ బాబు, ఎల్. పాండురంగయ్య, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు
## చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 30

పది సంవత్సరాలు అధికారంలో నుండి అధికారం కోల్పోగానే టిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంఎల్ ఏ క్యాంప్ లోఆఫీస్ జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంతోమంది అమరుల త్యాగాలను చూసి చలించిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే పది సంవత్సరాల నుంచి అధికారం అనుభవిస్తూ లక్షల కోట్ల అప్పులు చేసి, మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా విధ్వసం చేసి తెలంగాణ రాష్ట్ర పూర్తిగా అప్పుల రాష్ట్రంగా మార్చరని అని అన్నారు. అధికార అహంకారంతో అడ్డగోలుగా అక్రమ సంపాదనలు సంపాదించి,రాష్ట్రాన్ని మాత్రం దివాలా తీయించారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఆరు గ్యారంటిలను వంద రోజులలో అమలు చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.నిన్న బీబీనగర్ లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో చౌటుప్పల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాధగోని శేఖర్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు..



## హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో గాంధీ వర్ధంతి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 30 :

హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో మంగళవారం రోజు జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు(%=ఉదీ%),సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి . వారితో పాటు ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి పాల్గొన్నారు.



## గాంధీ వర్ధంతి సందర్భంగా
## ఘనంగా నివాళులు అర్పించిన శివాజీ యూత్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 30 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గాంధీ వర్ధంతి సందర్భంగా శివాజీ యూత్ అధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోరే మల్లేష్,మజ్జిగ నరేష్,యూత్ సభ్యులు పాల్గొన్నారు .

## మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా
## ఘన నివాళులు అర్పించిన జడ్పీ చైర్మన్



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 30 : యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి మంగళవారం రోజు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్ముడు అహింస వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్నైనా ఛేదించవచ్చని నిరూపించి వలసవాదుల చెరనుండి ఆఖండ భారతదేశానికి విముక్తి కలిగింది అని ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పిన జాతిపిత మహాత్మాగాంధీ అని కొనియాడారు.

## మహాత్మాగాంధీ చూపిన బాటలో పయనించాలి
### "సర్పంచ్ కొమిరెల్లి రాంరెడ్డి"



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 30:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో సర్పంచ్ కొమిరెల్లి రాంరెడ్డి మంగళవారం రోజు మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింసా మార్గాలను గాంధీజీ సూచిస్తూ, వాటి బాటలోనే పయనించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారని గాంధీ చూపిన బాటలోనే ప్రతిఒక్కరు పయనించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోల్పునూరి అంజయ్య గౌడ్, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాప్రా వీర శైవ క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,జనవరి30:కాప్రా వీర శైవ సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం కాప్రా విజయ హై స్కూల్ లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్లు స్వర్ణ రాజ్ శివమణి,సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వీరశైవుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా సామూహిక కార్యక్రమాలు నిర్వహించేందుకు బసవ భవన్ ఏర్పాటుకు సహకరిస్తానన్నారు.వీరశైవ సాంప్రదాయం ప్రకారం వీరశైవులకు అవసరమైన ప్రత్యేక స్మశాన వాటిక ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి, గుండారపు శ్రీనివాస్ రెడ్డి,పావని,విజయ హై స్కూల్ కరస్పాండెంట్స్ కుప్పునూరు రాజేష్, కొప్పునూరు ప్రవీణ్,నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కొత్త అంజిరెడ్డి,సుడుగు మహేందర్ రెడ్డి,కాసం మైపాల్ రెడ్డి,బన్నాల ప్రవీణ్,భద్రుద్దీన్, సంజీవ రెడ్డి,బైరీ భాస్కర్ గౌడ్, మహేష్ గౌడ్,నవీన్ గౌడ్,వీరశైవ పెద్దలు యావపురం విశ్వనాథం,గంగా ఈశ్వరయ్య,శశి కుమార్,సమాజ అధ్యక్షుడు దేశాయి బండే గౌడ, వుల్లెం బాల్రాజ్,యావాపురం రవి,జ్ఞానేశ్వర్, శివానంద్,శంభు లింగం,మాన్కరి శివ,మఠం శివ కుమార్,రామ్ భద్రయ్య ,భీమశంకర్,సిద్దేశ్వర్, గిరిజాపతి, భద్రయ్య, మహేష్, రంశెట్టి తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి గాంధీ పార్కులో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 30 :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ పార్కు లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గాంధీ విగ్రహానికి పులమాలతో నివాళులర్పించారు.ఇట్టి కారిక్రమంలో పిసిసి డెలిగేట్ రవికుమార్, పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్ ,మాజీ మునిసిపాలిటీ చైర్మన్ బర్రె జంగిర్ , ఈరపక నర్సింహ ,కైరాం కొండ వెంకటేష్, పడిగల ప్రదీప్ ఎండీ మాజర్, కాలే నాగరాజు, పిట్టల బాలరాజు, పార్వతీ మల్లేశ్ ,శమాల రవిందర్ రెడ్డి, మంద గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని
## ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 30 యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమల్లో బాగంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం,వెంకటాపూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,ప్రజలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి జడ్పీచైర్మన్ సందీప్
## రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి క్షమాపణలు చెప్పాలి
### ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్న
### ప్రతిపక్ష పార్టీలపై అధికార పార్టీ వ్యవహార శైలి సరైంది కాదు
### విలేకరుల సమావేశంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్

దేవరకొండ జనవరి 30 వార్త మిర్రర్ :

ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై హామీల అమలుకు ఒత్తిడి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారని మాజీ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు రవీంద్ర కుమార్ మాట్లాడుతూ....... రుణమాఫీ అడిగితే ఓపికతో సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం సహనం కోల్పోయినట్లు మాట్లాడడం సరికాదన్నారు. ఆరు గ్యారంటేలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు నాలుగు వందలకు పైగా అమలు కానీ హామీలు ఇచ్చిన ప్రభుత్వం ఏమీ చేయలేక పోతుందన్నారు. హామీల గురించి ప్రశ్నించిన కేబినెట్ ర్యాంకు నాయకుడు సందీప్ రెడ్డి పై జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రవర్తించిన తీరు సరి కాదన్నారు. ప్రతి పక్ష ప్రజాప్రతినిధులు పై దాడిని ఖండిస్తున్నామన్నారు. సందీప్ రెడ్డికి అరవై లక్షల సభ్యత్వం కలిగిన బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అండగా వున్నారని పేర్కొన్నారు. సందీప్ రెడ్డి గురించి మంత్రి మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,హన్మంత్ వెంకటేష్ గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,%ూాజూ% చైర్మన్లు ముక్కమల్ల బాలయ్య, వెల్లుగురి వల్లపు రెడ్డి,తుం నాగార్జున్ రెడ్డి,బిఆర్ఎస్ మండలాల అధ్యక్షులు టి.వి.ఎన్.రెడ్డి,దొంతం చంద్రశేఖర్ రెడ్డి,లోకసాని తీర్పతయ్య,రమావత్ దస్రు,దొందేటి మల్లా రెడ్డి,కేసాని లింగా రెడ్డి,మేకల శ్రీనివాస్ యాదవ్,గాజుల ఆంజనేయులు, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,గోపిడి కిష్టారెడ్డి,రమావత్ మోహన్ కృష్ణ,తోటకురి పరమేష్,ఉజ్జిని నరేందర్ రావు,రమావత్ రమేష్,అరేకంటి రాములు,మాధవరం జనార్ధన్ రావు,కేతావత్ శంకర్ నాయక్,గోసుల అనంతగిరి,జర్పుల లోక్య నాయక్,బొడ్డుపల్లి కృష్ణ,గాజుల రాజేష్,బొల్లు రామకృష్ణ, పొట్ట మధు,తదితరులు ఉన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానం రద్దుకైభగత్ సింగ్ స్ఫూర్తితోఉద్యమించాలి
### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు

దేవరకొండ జనవరి 30 వార్త మిర్రర్ ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో మంగళవారం నాడు మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన జాతీయ విద్యావిధానం2020ని రద్దు చేయాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూలి... విద్యా కాషాయీకరణ, విద్యా ప్రైవేటీకరణ,కార్పొరేటీకరణ నూతన విద్యా విధానం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం-2020 విద్యార్థులు, ప్రజలందరూ దీనిని తిరస్కరించాలి ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని, దాని లో భాగమే కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం-2020 తీసుకొచ్చారని విమర్శించారు. విద్యా కార్పొరేటీకరణ, కాషాయికరణ చేయాలని కేంద్రం కుట్ర పన్నుతోందని అన్నారు. నాణ్యమైన విద్య పొందే హక్కును కోల్పోతారని, విద్యా వ్యాపారీకరణ వలన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు సామాజిక న్యాయం దూరం చేసే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకటే పరీక్షలు నిర్వహించే సంస్థ, ఒకటే రెగ్యులేషన్ సంస్థఒకటే అక్రిడిటేషన్ సంస్థ, ఒకటే ప్రమాణాలు నిర్ణయించే సంస్థలను స్థాపించడం వల్ల రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని అన్నారు. ప్రాచీన భారతదేశ శాశ్వత జ్ఞానంపై ఆధారపడి రచించిన ఈ విద్యా విధానం దేశం లోనే సుసంపన్నమైన, వైవిద్య భరితమైన భిన్నత్వంలో ఏకత్వానికి బదులు విద్యాకాషాయికరణ హిందుత్వ ఆధారిత రాజ్యాన్ని, సమాజాన్ని స్థాపించడానికి బాటలు వేస్తుందన్నారు. ఈ విద్యా విధానంలో ప్రైవేటు విశ్వవిద్యాలయలను, విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతిస్తారని తెలిపారు.నూతన జాతీయ విద్యా విధానం (2020) రద్దు చేయాలని, విద్యను రాష్ట్ర జాబితాలో చేర్చి,అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘ ఎన్నికలు జరపాలని,అన్ని విద్యాలయాల్లో టీచింగ్ మరియు నాన్ టీచింగ్



ఖాళీలను భర్తీ చేయాలి,యువతకు ఉపాధి కల్పించేందుకు పార్లమెంట్ తప్పని సరిగ బిఎన్ఈజిఏ" భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టం" అమలు చేయాలని, క్రీడా విద్యార్థులకు బహిరంగంగా అందుబాటులో ఉండే ప్లే గ్రౌండ్లు, కోచ్లు, పరికరాలు మరియు క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాలని,రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలి. ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలి, రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని.రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని.లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంశోద్దీన్, డివిజన్ కోశాధికారి వట్టెపు శివకుమార్, మండల అధ్యక్షులు నల్లగాసు సైదులు యాదవ్, గర్ల్స్ కమిటీ సభ్యులు నూనె జ్యోతి, ఎన్ స్వాతి, ఎన్ వీణ, ఏ సంధ్య, నాయకులు ఎన్ శ్రీకాంత్, కార్తీక్, చరణ్, సాయికుమార్, రామకృష్ణ,శివ, అంజలి, యమిని, దేవిక,లితిక శ్రీవాని తదితరులు ఉన్నారు.



## జడ్పీ చైర్మన్ పై దాడి ఘటనలో పక్షపాత ధోరణితో
### వ్యవహరించిన పోలీసు అధికారులపై చర్యలు
### తీసుకోవాలని డిజిపికి బిఆర్ఎస్ పక్షాన వినతిపత్రం అందచేత

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 40 : హైదరాబాద్ లో తెలంగాణ డీజీపీ కి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిపై దాడి ఘటనలో పక్షపాత ధోరణితో దురుసుగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవలసినదిగా బిఆర్ఎస్ పార్టీ పక్షాన రిప్రెసెంటేషన్ అందజేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి , సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జా దీపిక , రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ , శాసనమండలి సభ్యులు ఎల్ రమణ , మాజీ శాసనసభ సభ్యులు భాస్కర రావు , శానంపూడి సైదిరెడ్డి , పైళ్ల శేఖర్ రెడ్డి , కోరు కంటి చందర్ , మాజీ కార్పొరేషన్ చైర్మన్లు రావుల శ్రీధర్ రెడ్డి , సి.హెచ్ రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## తుర్కపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో
## పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 30 :

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై మండిపడ్డారు.జగదీష్ రెడ్డి నువ్వు కేసీఆర్ కు మందులో సోడా పొసే నువ్వు కూడా కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించడం సరికాదన్నారు.కేసీఆర్ కు మందులో సోడా పోసి మంత్రి పదవి తెచ్చుకున్నావన్నారు.తెలంగాణ పేద ప్రజల కోసం మంత్రి పదవిని తాగ్యం చేసిన నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.కోమటిరెడ్డి వెంకటరెడ్డి పైన చేసిన వ్యాఖ్యలు జగదీష్ రెడ్డి ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.భూమికి జానెడు లేని నువ్వు మాట్లాడితే నీకు ప్రజలు,మహిళలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడోత్సవాలు కూరెళ్ళ గ్రామంలో ఫిబ్రవరి 01నుండి ప్రారంభం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 30 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడోత్సవాలు అంబేద్కర్ యూత్ క్రికెట్ టోర్నమెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 01నుంచి 08వరకు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ క్రీడల్లో గెలుచుకున్న జట్టుకు మొదటి బహుమతి 25000/-లు మరియు షీల్డ్, ద్వితీయ బహుమతి 15000/-లు మరియు షీల్డ్,మ్యాన్ ఆఫ్ ది సీరీస్ కు 5000/-లుబీబెస్ట్ బ్యాట్స్ మెన్, బెస్ట్ బౌలర్ కి1016/-లుఅందించబడును అని తెలిపారు. క్రీడోత్సవాలు ప్రారంభానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,మరియు డిసిసిబి చైర్మన్ టిఎస్ సిఏబి వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,ఆత్మకూరు(ఎం)సబ్ఇన్స్పెక్టర్ డి నాగరాజు, స్థానిక సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, వైస్ ఎంపిపి బాషబోయిన పద్మ పాపయ్య యాదవ్,ఉప సర్పంచ్ కొమ్ము నరేష్,టిఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ళ రమేష్ మాదిగ, పంచాయతీ కార్యదర్శి గుర్రం వినోద్ కుమార్ పాల్గొంటారు అని అన్నారు.ఈ క్రీడోత్సవాలు నిర్వహణకు దాతలు ఎరుకల స్వామి 25000/-లుబీబాషబోయిన ఉప్పలయ్య 15000/-లుబీఉప్పల మచ్చగిరి15000/-లుబీగడ్డం అశోక్ 8000/-లుబీబాషబోయిన స్వామి 6000/-లుబీ బాషబోయిన పద్మ పాపయ్య 5000/-లుబీకూరెళ్ళ రమేష్, కొమ్ము నరేష్, తడిసిన మల్లారెడ్డిలు ఒక్కొక్కరు 5000/-లుబీటెంట్లుకు దాత బాషబోయిన లింగంబీక్రీడాకారులకు ప్రేక్షకులకు మంచినీటిని అందించే దాత గడ్డం సుమలత-సురేష్ లుబీ గ్రౌండ్ దాతలు బండ మహేష్, హనుమంతుల రమేష్ లు అని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ క్రీడోత్సవాలలో పాల్గొను సభ్యులు కమిటీ నియమనిబంధనలు పాటించాలని అన్నారు. క్రీడల్లో పాల్గొను సభ్యులు కమిటీ సభ్యుల నిర్ణయానికి కట్టుబడి ఉండాలి అని వారు తెలిపారు.



## జాతిపితకు ఘన నివాళులర్పించిన వాసవి మిత్ర మండలి

కాప్రా,వార్త మిర్రర్,జనవరి30:జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో కాప్రా సర్కిల్ కార్యాలయంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.దేశ స్వాతంత్రం కోసం శాంతియుత పోరాటంతో సాధించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శం కావాలని వాసవి మిత్ర మండలి ప్రతినిధులు అన్నారు.ఈ కార్యక్రమంలో రేబల్లి శ్రీనివాస్,రామని తిరుమలేష్,పెద్ది శ్రీనివాస్, అమర కృష్ణ,బెలిదే భగవాన్,గంప కృష్ణ,సిద్దిపేట శ్రీనివాస్,వెంకటేష్,ఉప్పల ఆంజనేయులు పాల్గొన్నారు.




## వాసవి క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి

దేవరకొండ జనవరి 30 వార్త మిర్రర్ :వాసవి క్లబ్ వనిత దేవరకొండ గ్రేటర్,వాసవి క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో మంగళవారము నాడు మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీ బజార్ లో గల గాంధీ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ బజార్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి మహాలక్ష్మి వయోవృద్ధ ఆశ్రమంలో వృద్ధ మహిళలని శాల్వలతో సత్కరించి వారికి పండ్లు బ్రెడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొనుకునూరి విజయ వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ కార్యదర్శిలు అతుకురి ఆంజనేయులు,మంచి కంటి పద్మ కోశాధికారులు కుంచకూరి శిరీష, కండెసత్యం 104 ఏ డిస్టిక్ వాసవి క్లబ్ ఇంచార్జ లకుమారపు మల్లయ్య సుకన్య జోన్ చైర్మన్ లు ఆలంపల్లి పద్మ నీలా సంజీవ కుమార్ ఐపీఎస్ గోవిందు కొండయ్య తదితరులు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు..



## ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ గృహ నిర్మాణ స్కీం వేముల వీరేశం

### త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పూర్తి చేస్తాం

చిట్యాల వార్తా మిర్రర్:డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తాం అని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు.చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో మంగళవారం నాడు 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం పల్లెప్రకృతి వనం,యాదవ సంఘం భవనం ప్రారంభించి,గ్రామ సర్పంచ్ వార్డు సభ్యుల పదవీ పూర్తి చేసుకున్న సందర్భంగా శాలువాతో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టితో పనిచేస్తుందని అన్నారు ముఖ్యంగా గ్రామంలో గతంలో నేను తొలిసారి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు శంకుస్థాపన చేశాను వాటిని ఇప్పటికీ పూర్తి చేయలేదని అన్నారు కానీ అది త్వరలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా మంత్రి కోమటిరెడ్డి సహకారంతో త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ గృహ నిర్మాణ స్కీం కింద ఇల్లు ఇస్తామని తెలిపారు. యాదవలకు రాబోయే రోజుల్లో గొర్రెల యూనిట్లు గత ప్రభుత్వంలో సబ్సిడీ ద్వారా అందజేసేది ఈ ప్రభుత్వం పూర్తి సబ్సిడీ తో త్వరలో పూర్తి ఉచితంగా అందజేస్తుందని అన్నారు. అతి త్వరలో జాతీయ రహదారి నుండి వట్టిమర్తి మీదుగా వనిపాకల వరకు రోడ్డు మార్గాన్ని పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరము వనిపాకల గ్రామంలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి గ్రామ సర్పంచులు బుర్రి రవీందర్ రెడ్డి, మేడి లింగమ్మ నరసింహ,ఎంపీటీసీ ఏళ్ల ప్రభావతి సత్యనారాయణ రెడ్డి, నర్రా మోహన్ రెడ్డి,కాటం వెంకన్న, గుడిపాటి లక్ష్మీ నరసింహ,ఉప సర్పంచ్లు సాగర్ల నరేష్, చాపల సతీష్,బట్టు ఐలేష్,ఎద్దులపురి కృష్ణ,ఏర్పుల పరమేష్, బెల్లి సైదులు దామనూరి రమేష్,కోనేటి యాదగిరి, సైదులు,తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పై అంచుత వ్యాఖ్యలు చేసిన మంత్రి మాటలు వెంటనే వెనకకు తీసుకోవాలి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 30చౌటుప్పల్ మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ పత్రిక విలేకరులతో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా గూడూరు గ్రామంలో సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పై అసభ్యంగా ప్రవర్తించి చైర్మన్ దౌర్జన్యంగా అహంకార పూర్వకంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రవర్తించిన తీరును మండల పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాను. బెషరుతుగా మంత్రి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డికి క్షమాపణ చెప్పారని డిమాండ్ చేశారు. మంత్రి ప్రవర్తన తీరును ప్రజాసామాన్యంలో ప్రజలందరూ తీవ్రంగా ఖండిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి, ఎక్స్ జిల్లా డైరెక్టర్ రైతుబంధు సమితి ముప్పిడి శ్రీనివాసరెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు, మండల పార్టీ సహాయ కార్యదర్శి బొడిగె ఆనంద్ గౌడ్, దేశగోని రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు..




## శివాజీ విగ్రహా ప్రతిష్ఠాపనకు విరాళాల సేకరణ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 30 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శివాజీ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేయబోతున్న శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి తొండల లక్ష్మీనర్సమ్మ - హన్మంతు గౌడ్ ల జ్ఞాపకార్థం వారి మనుమలు నాగరాజు గౌడ్ (శ్రీ రేణుక ఎల్లమ్మ డిజిటల్ లాండ్ సర్వే) - అనిల్ కుమార్ గౌడ్ లు 10,116/- రూ,,లుబీలోడి మహేష్(ఎన్ఎస్యూఐ పట్టన అద్యక్షులు)- ప్రదీప్ తండ్రి నర్సయ్య 10,116/- రూ,,లుబీపోలిశెట్టి నర్సయ్య గుప్తా (కొరటికల్) - 5116/- రూ,,లుబీ మురారిశెట్టి సురేష్ గుప్తా (కొరటికల్)- 5116/- రూ,,లుబీ మురారిశెట్టి రాజు గుప్తా (కొరటికల్)- 5116/-లుబీదాచ శ్రీహరి గుప్తా(తిమ్మ పురం)- 5116/- రూ,,లుబీఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్ ప్రధానకార్యదర్శి మజ్జిగ నరేష్ మురారిశెట్టి మల్లేశం సార్,యూత్ సభ్యులు దిగోజు శ్రీనివాసచారీ, ఉగ్గె నరేష్,యాస మురళీ, మొలుగూరి రాజు, మల్గ క్రాంతి, పైళ్ళ రాజు, తొండల అనిల్,పంజాల రాజు, లోడి మహేష్ ,ప్రదీప్ ,పంజాల వివేక్,కొమ్మరాజుల ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ రెండు లక్షల ప్రమాద భీమా చెక్కును మృతుడి కుటుంబానికి అందజేసిన ఎమ్మెల్యే బాలునాయక్

పీ. ఏ.పల్లి జనవరి 30 వార్త మిర్రర్ :పీ.ఏ.పల్లి మండల పరిధిలోని అంగడిపేట గ్రామానికి చెందిన దండుగుల సైదులుతేదీ 27-10-2022 నాడు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఇతనికి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో రెండు లక్షల ప్రమాద భీమా చెక్కును మంగళ వారం నాడు దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చేతులమీదగా వారి కుటుంబ సభ్యులకు,జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్,ఆధ్వర్యంలో చెక్కును పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగాఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదలకు అండగా ఉంటుందంటూ ఈ కార్యకర్తలకు నేను సేవకుడిలా పనిచేస్తానంటూ నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చిన ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీ అధినేత నేనావత్ బాలునాయక్ ప్రజల ప్రక్షాళన ఉంటానంటూ వివరించడం జరిగింది. రోడ్డు ప్రమాదంలో మరణించిన సైదులు కూతురు ఎం బి బిఎస్ మొదటి సంవత్సరం చదువుతుందని తెలుసుకున్న వెంటనే మొదటి సంవత్సరం అయ్యే ఖర్చు 50వేల రూపాయలు తన వంతు ఆర్థిక సహాయం చేస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోడియ నాయక్. వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి సతీష్ రెడ్డి . వంగాల వెంకటరెడ్డి. పులి కుశలయ్య. బొల్లు సత్యనారాయణ. విడియాల రామయ్య .పాండు . శేఖర్ రెడ్డి. చిరంజీవి. సతీష్ కుమార్. అక్బర్. మహేష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది..



## శివాజీ యూత్ అధ్వర్యంలో ఘనంగా సన్మానం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 30 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఉత్తమ బిఎల్ఓ (%దీూ%) అవార్డ్ ను కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న మురారిశెట్టి శ్రీవాణిని మరియు నుతనంగా ఎన్నికైన శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థాన కమిటీ అధ్యక్షులు గుండెగానీ ఐలయ్యని డైరెక్టర్లు రాచమల్ల సత్తయ్య, మజ్జిగ నర్సయ్య, దిగోజు శ్రీనివాసచారి, ఎలిమినేటి ఏలెందేర్,మజ్జిగ నరేష్,కొంగరి పరుషరములు, ఇంజమురి నర్సింహ, బూడిద శేఖర్ గార్లను ఘనంగా సన్మానించిన శివాజీ యువజన మండలి. ఈ కార్యక్రమంలో యూత్ అద్యక్షులు కోరే మల్లేష్, ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, యూత్ సభ్యులు పాశం శేఖర్,మొలుగురి రాజు, తొండల అనిల్, లోడి మహేష్, లోడి మణికంఠ, పంజాల వివేక్, చేపురి సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 30

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తంగడపల్లిలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు భార్గవి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఎస్సీ ఎస్టీఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూతబడిన పాఠశాలలన్నిటిని పునః ప్రారంభిస్తామని ప్రకటించడం పట్ల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ పక్షాన హర్షం వ్యక్తం చేశారు. సాధ్యమైనంత త్వరగా ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటుచేసి ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు కల్పించాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అలాగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయలు హయ్యర్ ఎడ్యుకేషన్ చేయుటకు సంబంధించిన జీవో నెంబర్ 342 ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని మరియు జీ ఓ నెంబర్ 2 లో ఉన్న అడక్వసీ ని తొలగించి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కోశాధికారి దుబ్బాక యాదయ్య పాఠశాల ఉపాధ్యాయులుశ్రీ రాములు, నర్సింగరావు,మోట్ సత్తయ్య, వెంకటయ్య, రవికుమార్,రాజేంద్రప్రసాద్, నర్సింహా,వెంకటేశ్వర రావు,రమాదేవి,మంగమ్మ, శ్వేత, రాధిక, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నియోజకవర్గ కన్వీనర్ గా వస్కుల రాజ్ కుమార్

దేవరకొండ జనవరి 30 వార్త మిర్రర్ ::దేవరకొండ ఐ. బి. అతిథి గృహంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు,ఉమ్మడి జిల్లాల ఇన్చార్జ్ దళిత రత్న బుర్రి వెంకన్న నియోజకవర్గ కన్వీనర్ గా వస్కుల రాజ్ కుమార్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. నియామక పత్రం అందుకున్న వస్కుల రాజకుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం బాబాసాహెబ్ స్థాపించినటువంటి ఈ సంస్థలో మండలాల వారీగా కమిటీలు వేసి పూర్తిస్థాయిలో బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భరపటి వెంకటయ్య నియోజకవర్గ నాయకులు చేపూరి రాజేష్,కోకన్వీనర్ గిరి,యాదగిరి తదితరులు పాల్గొన్నారు..



## చిట్యాల మండలంలోని పలు గ్రామాల లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన


### ఎమ్మెల్యే వేముల వీరేశం

### గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

చిట్యాల వార్తా మిర్రర్: నకిరేకల్ నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేసి సస్యశ్యామలం చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వేంబావి, తాళ్ల వెల్లంల, బోయగుబ్బ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెంబావి గ్రామంలో పది లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తాళ్ల వెల్లంల గ్రామంలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బోయగుబ్బ గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఆమ్ లోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని చిట్యాల మండలంలోని ప్రతి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి ఉత్తమ మండలం గా తీర్చిదిద్దుతానని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందుతాయని తెలిపారు. సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి, సర్పంచ్ లు కంచర్ల సునీత వెంకట్ రెడ్డి,జనగాం రవీందర్, అద్దెల నర్సిరెడ్డి, ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం,ఎంవిహెచ్ ఫౌండేషన్ చైర్మన్ వడ్డేపల్లి శ్రీశైలం, అద్దెల లింగారెడ్డి,బట్టు ఐలేష్,ఎద్దుల పూరి కృష్ణ ఏర్పుల పరమేష్, సల్ల రాజు,బాజా నర్సింహా, కోనేటి యాదగిరి, సైదులు, వెంబవి గ్రామ శాఖ అధ్యక్షులు బొడిగె ప్రసాద్ పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన

### తూప్రాన్ పేట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెంచల శ్రీనివాస్




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 30 చౌటుప్పల్ మండలం గ్రామంలోని లో "వార్త మిర్రర్" తెలుగు దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను తూప్రాన్ పేట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెంచల శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. తనంతరం మాట్లాడుతూ వార్త మిర్రర్ దినపత్రిక ప్రజా సమస్యలను వెలుగెత్తి చాటుతుందని అట్టి సమస్యల పరిష్కారానికై తన వంతు పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంచల శంకర్, మాజీ ఉపసర్పంచ్ చెంచల పోచయ్య, గుండెబోయిన నవీన్, తదితరులు పాల్గొన్నారు..

# ఓర్పు సహనం ఉత్తమ భూషణం (తిరుమల శంకర్)



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 30

'కామ క్రోధాదులు మనిషి వెన్నంటి ఉండే దుర్గుణాలు. వాటిని సహనంతో వదిలించుకొని ముందుకు నడిచే మనిషే మనీషి అవుతాడు' అని పురాణ సాహిత్యం చెప్పింది. 'అలా మహాత్ముడిగా మారాలంటే ఎంతో చాకచక్యం అవసరం' అనీ అది సూచిస్తోంది. ఇలా అనడానికి కారణం మానవ నైజం. ఎవరైనా తనకు నచ్చినట్లు ప్రవర్తించకపోతే వెంటనే కోపం వస్తుంది. కోపం వల్ల జ్ఞాపకశక్తి నశిస్తుంది. అందువల్ల ఇంగీతాన్ని కోల్పోతాం. ఆవేశాన్ని దిగమింగుకొని సంయమనంతో ఆలోచించి సహనంగా ప్రవర్తించి నిర్ణయం తీసుకునే శక్తి రావడానికి చాలా సాధన కావాలి. ఉత్తముడికి కోపం క్షణంలో మాయమవుతుందట. మధ్యముడి కోపం ఓ ఘడియ వరకు, అధముడికి ఒక రాత్రి పగలు వరకు, పాపిష్టివాడి కోపం మాత్రం జీవితాంతం ఉంటుందన్నది. పెద్దల మాట. మనసులో పుట్టిన క్రోధాన్ని పాము కుబుసంలా వదిలిపెట్టాలి. భగభగ మండే క్రోధాగ్నిని ఓర్పు అనే నీళ్లు చల్లి చల్లార్చాలి. అది చెప్పినంత సులువుగా అబ్బే లక్షణం మాత్రం కాదు. అలాగని అసాధ్యం కూడా కాదు. సాధనతో ఓర్పును అలవరచుకోవాలి ధార్మిక ప్రవర్తనతో నమ్మకంతో ఓర్పును సాధించవచ్చు. తన ధర్మ ప్రవర్తనతో సహనశీలిగా ఉన్న వ్యక్తి కాబట్టే రాముడి కథ ఇన్ని యుగాల తరవాతా మనకు ప్రాతఃస్మరణీయమైంది. భారత రామాయణాల్లోని ఎన్నో పాత్రలను పరిశీలించడం ద్వారా సహనం, సంయమనం వంటి లక్షణాలను అలవరచుకోవడాన్ని సాధన చేయవచ్చు. ధర్మరాజు దుర్యోధనుడి కాలు వులో జూదం ఆడేటప్పుడు, అజ్ఞాతవాస సమయంలోను ఎప్పుడోఒకప్పుడు సహనం కోల్పోయి ప్రవర్తించి ఉంటే దాని పర్యవసానం ఏ విధంగా ఉండేదో ఊహించవచ్చు.హనుమంతుడు సీతాన్వేషణలో సముద్రాన్ని దాటే క్రమంలో సురస అనే అతి భయంకర రాక్షసి అడ్డగించినప్పుడు ఎంతో సంయమనంతో చేతులు జోడించి 'సీతామాతను వెతుకుతూ వెళు_న్నాను... దారివ్వు తల్లీ' అని ప్రార్థించాడు. మాట వినని సురస నోటి నుంచి తన శరీరాన్ని అంగుష్టమాత్రంగా చేసి లోపలికి వెళ్ళి అంతే వేగంతో బయటకి వచ్చి వినయంగా ఆమెకు చేతులు జోడించాడు. ఆంజనేయుడి సౌమ్యతకు, సహనానికి సురస ఆనందించి ఆశీర్వదించింది. రావణుణ్ని అంగీకరించకపోతే చంపి తినేస్తామని బెదిరించిన రాక్షస స్త్రీల హింసలను ఓర్పుతో భరించి, సీత రాముడి కోసం ఎదురుచూసింది. అందుకనే భూమాతకు ఉన్న ఓర్పు ఆమె కుమార్తె సీతమ్మకుంది అంటుంది రామాయణం.విత్తు నాటిన మరునాటి నుంచే ఫలసాయం కోసం ఎదురు చూడటం ఎంతవరకు సమంజసం? దానికి నీరు అందించి, చీడపీడల నుంచి రక్షించి ఓర్పుగా సంరక్షిస్తేనే ఫలసాయం చేతికొస్తుంది. సాధారణంగా మానవులు అలంకారంగా ఆభరణాలను ధరిస్తారు. కానీ, లోకంలో ఉత్తములైనవారు ఓర్పును భూషణంగా ధరిస్తారని మహాభారతంలో విదురుడు చెబుతాడు. కొంత సమయం ఓర్పుతో నిగ్రహంతో వేచి చూస్తే ఎన్నో యుద్ధాలను, నష్టాలను అరికట్టవచ్చు. పద్దవాడు చెడ్డవాడు కాదు అనే లోకోక్తి కూడా ఉంది. ఇదే విషయాన్ని బోధించే విధంగా 'దాంతునికైనా వేదాంతునికైనా దార, సుతులు, ధన ధాన్యములుండినా, సారకు జపతప, సంపద కలిగి శాంతమూ లేక సౌఖ్యము లేదు' అంటాడు త్యాగయ్య. అందుకనే ఈ లోకంలో ఉన్నత స్థాయికి చేరుకునే వ్యక్తికి ఉండాల్సిన ఉత్తమ భూషణం- ఓర్పు.



## ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు

చింతపల్లి, వార్తమిర్రర్ జనవరి 30

మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామంలో మంగళవారంనాడు గాంధీ వర్ధంతి సందర్భంగా రాటకొండ గణేష్ జ్ఞాపకార్థంగా నిర్మించిన న్యూట్రిషన్ పార్కులో సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం,మాజీ సర్పంచులు కురుమేటి బజార్,నాదిరి రమేష్,గౌని జంగయ్య,ఉప సర్పంచ్ పెంటమల్ల జంగయ్య,వార్ నెంబర్స్ పోలమోని అయోధ్య,కొండ్రెడ్డి రాములు,చిలువేరు జంగయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుర్మేటి అభిలాష్, ఉపాధ్యక్షులు అధ్యక్షులు గజ్జ అనిల్,గ్రామ పెద్దలు చిన్న రాములు,కురుమేటి రామకృష్ణ,బుర్రి యాదయ్య, ముద్దం శేఖర్,కురుమేటి శ్రీను,షఫీ,తెరటిపల్లి శేఖర్,నాదరి కుమార్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటన వివరాలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 30 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నేటి పర్యాటన వివరాలు(తేదీ:31-01-2024 బుధ వారం)(1)మధ్యాహ్నం 3.00 గంటలకు మూట కొండూరు మండలం నాంచారి పేట గ్రామంలో పి హెచ్ సి సబ్ సెంటర్ శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటరు .(2) సాయంత్రం 4.00 గంటలకు తుర్కపల్లి మండలము వెల్పల్లీ గ్రామంలో పి హెచ్ సి సబ్ సెంటర్ శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటరు.(3)సాయంత్రం 5:00 గంటలకు బొమ్మలారమరం మండలం కాజీపేట మన ఊరు మన బడి స్కూల్ బిల్డింగ్ ప్రారంభోత్సవంలా పాల్గొంటారు. అని పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.



## రోడ్డు పక్కనే పొంచి ఉన్న ప్రమాదం

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి జనవరి 30

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో గతకొన్ని రోజుల నుండి రోడ్డు పక్కన మహిళమండలి భవన నిర్మాణం ఆవరణలో వాటర్ కోసం ట్యాంక్ ఏర్పాటు చేశారు.దానికి పై కప్పు వేయడం మానేశారు.ఎవరైనా పిల్లలు,గ్రామ ప్రజలు పడితే ప్రమాదం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వెంటనే మరమ్మత్తు చేసి దానిపై కప్పు చేయాలని కోరుతున్నారు.కాంట్రాక్టర్ స్పంచింది సకాలంలో చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.




## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి ఇబ్రహీంపట్నం డిఈ పి.యాదగిరి

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 30 విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని విద్యుత్ శాఖ ఇబ్రహీంపట్నం డి ఈ పి.యాదగిరి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం విద్యుత్ శాఖ డివిజన్ పరిధిలోని పలు విద్యుత్ సబ్స్టేషన్లను మంగళవారం సందర్శించి వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.అదేవిధంగా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా లైన్లకు అడ్డు ఉన్న చెట్ల కొమ్మలను సిబ్బందితో తొలగింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవికాలం దృష్ట్యా వినియోగదారులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పలు ప్రాంతాల్లో వంగిపోయిన విద్యుత్ స్తంభాలు తొలగించి వాటి స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేస్తామన్నారు.నిరంతరం విద్యుత్ సరఫరా అందించడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏడిఈ జి .సైదులు, ఆదిభట్ల ఏఈ ఎస్ ఎన్ జయన్న , లైన్మెన్ సురేందర్ రెడ్డి. తదితరులు సిబ్బంది పాల్గొన్నారు .



## ఉమ్మడి నల్లగొండ జిల్లాల చార్జిగా ఆల్ ఇండియా సమతా సైనిక్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా బుర్రి వెంకన్న

దేవరకొండ జనవరి 30 వార్త మిర్రర్ ఆల్ ఇండియా సమత సైనిక దళ్ ఉమ్మడి నల్గొండ జిల్లాల ఇన్చార్జిగా ఆల్ ఇండియా సమతా సైనిక్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న ని నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య సోమవారం నాడు హైదరాబాదులో నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బుర్రి వెంకన్న మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ సంస్థలు పనిచేయడం చాలా అదృష్టమని బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయన సాధన కోసం ప్రతి ఒక్కరూ ఈ సంస్థలో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.రాజ్యాంగ హక్కుల కోసం ప్రతి ఒక్కరు కంకణబద్ధులై రాజ్యాంగ పలాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలని ఆయన అన్నారు. నాకు ఇచ్చిన ఈ బాధ్యతను జిల్లా స్థాయిలో పూర్తిగా కమిటీలు వేసి సంఘ బలోపేతానికి కృషి చేస్తానని నాకు ఈ బాధ్యతను ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు వారికి రాష్ట్ర కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు జై భీములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా స్నేహభావంతో మెలగాలి

### ప్రభుత్వ అధికారులు ప్రజల సంక్షేమం కోసమే పనిచేయాలి

### సర్వసభ్య సమావేశంలో సర్పంచులను సత్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్




చందంపేట జనవరి 30 వార్త మిర్రర్ :ప్రభుత్వ అధికారులు ప్రజల కోసమే సత్వర తమ సేవలను అందించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం నాడు చందంపేట మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిత్రియాల పీఏసీఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ ల పదవీకాలం ఇంకా రెండు రోజులలో ముగియడంతో సర్వసభ్య సమావేశానికి చందంపేట మండల సర్పంచులు పూర్తిస్థాయిలో ఈ సమావేశానికి హాజరు కాలేదని, రాజకీయాలకు అతీతంగా స్నేహభావంతో మెలగాలని ఉద్దేశంతోనే ఈ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. గడచిన ఈ ఐదు సంవత్సరాల కాలంలో సర్పంచ్లు ఎదుర్కొన్న ఒడిదుడుకులు కార్యాలయంలోని ప్రభుత్వ అధికారులు గ్రామాలకు అందించవలసిన సేవలు సకాలంలో అందించకపోయిన సర్పంచులు వాటన్నిటిని అధిగమించి ప్రజారక్షణ ధ్యేయంగా సర్పంచులు పనిచేశారని వారు తెలిపారు. చందంపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలోని ఎక్కడలేని సమస్య మండలంలో ఉందని ఆ సమస్యపై గత ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయని ప్రస్తుత ఎమ్మెల్యే ఈ సమస్యను వీలైనంత తొందరగా తీర్చి వెనుకబడిన చందంపేట మండలంలో భూ నిర్వాసితులకు సమపూరిత న్యాయం చేయాలని ఆయన కోరారు. అనంతరం సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ చందంపేట మండల కేంద్రంలో సర్పంచులతో ఈ చివరి సర్వసభ్య సమావేశం నిర్వహించడం ఈ సమావేశానికి మండల సర్పంచులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడం పట్ల వెలితిగా ఉందని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే సర్పంచులు గా ఎన్నికైన సర్పంచులు గత ప్రభుత్వాల వైఫల్యాలకు నిదర్శనంగా అధికార పార్టీ సర్పంచులు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సర్పంచులు సకాలంలో బిల్లులు చెల్లించక అప్పుల లో కూరుకుపోయారని చాలామంది సర్పంచులు తమ ఆవేదనలు వెళ్లబుచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆయన అన్నారు. గడచిన ఐదు సంవత్సరాల్లో సర్పంచులు ఎన్నో గ్రామానికి కావాల్సిన అన్ని రకాల సదుపాయాలను కార్యక్రమాలను వారి శక్తికి మించి నిర్వర్తిస్తూ వారి బాధ్యతలకు న్యాయం చేశారని ఆయన అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తుందని ప్రజల శ్రేయస్సు ఈ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని అభిప్రాయపడ్డారు. మండల కేంద్రంలోని గ్రామ గ్రామాలలోని అధికారులు ఈ ప్రజా పాలనలో ప్రజలకు సంపూర్ణ సమన్వయంతో పనిచేయాలని గ్రామాల లోని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వ అధికారులు తమ సేవలను ప్రజలకు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యంగా పనిచేసిన ఏ స్థాయి ఉద్యోగులైన ఈ ప్రజా పాలన ప్రభుత్వం ఉపేక్షించేది లేదని వారికి వారి పట్ల తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బాలునాయక్ అధికారులను హెచ్చరించారు. అనంతరం ఈ సర్వసభ్య సమావేశానికి హాజరైన ఆయా గ్రామాల సర్పంచ్లను ఎమ్మెల్యే బాలునాయక్ వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో చందంపేట మండల ఎంపీపీ పార్వతి చందు నాయక్, వైస్ ఎంపీపీ జాల ప్రేమలత నరసింహారెడ్డి,జడ్పిటిసి బుజ్జి లచ్చిరాం నాయక్, ఎంపీటీసీ నోముల మల్లయ్య యాదవ్, చందంపేట కోఆప్షన్ మెంబర్ ఎండి సాధిక్, చందంపేట ఎంపీడీవో రాములు, చందంపేట ఎమ్మార్వో, చందంపేట మండల ఎంఈఓ సామ్యా నాయక్,మండల ఎంపీటీసీలు, మండల ప్రభుత్వ అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరం గ్రామ ప్రజలకు,నాయకులకు,అధికారులకు,పత్రిక మీడియా సోదరులకు హృదయపూర్వక ధన్యవాదములు మహేశ్వరం గ్రామ సర్పంచ్ కర్రోళ్ల ప్రియాంక రాజేష్ ముదిరాజ్ మరియు పాలకవర్గం

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి జనవరి 30 : అందరికి నమస్కారం రేపటితో గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం 5 సంవత్సరాల పదవీకాలం ముగుస్తున్నందున ఈ 5 సంవత్సరాల పాటు మాకు సహకరించిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం శాసన సభ్యురాలు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారికీ జడ్పీ చైర్మన్ అనితా హరినాథ్ రెడ్డీ గారికి మరియు ప్రజా ప్రతినిధులకు గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలకు సీనియర్ నాయకులకు యువకులకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు పోలీస్ సిబ్బంది వారికీ గ్రామ పంచాయతీ కార్మికులకు అధికారులకు అలానే డ్వాక్రా మరియు అంగన్వాడీ కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాము ఈ 5 సంవత్సరాల కాలంలో మహేశ్వరం గ్రామం ఎంతో కొంత అభివృద్ధి చెందినదని భావిస్తున్నాము అలానే మేముఖాని అలానే మా పాలకవర్గం కానీ ఈ 5 సంవత్సరాల కాలంలో ఎక్కడకూడ ఎలాంటి అవినీతికి పాల్పడకుండా పాలనా అందించామని సంతృప్తితో మా యొక్క పదవీకాలాన్ని ముగించుకుంటున్నాము రాబోయే కాలంలో కూడా మహేశ్వరం గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఒక మంచి వ్యక్తిని ఎన్నుకుంటారని ఆశిస్తున్నాము మల్లి ఒకసారి తెలంగాణలోనే అత్యధిక మెజారిటీతో మమ్మల్ని గెలిపించి ఈ 5 సంవత్సరాల పాటు మాకు సహకరించినందుకు ప్రతిఒక్కరికి ధన్యవాదాలు మా వాళ్ళ ఐన మా యొక్క పాలకవర్గం వాళ్ళ ఐన ఏమైనా తప్పు జరిగితే హృదయపూర్వకంగా క్షేమపనలు కోరుకుంటున్నాము అని తెలియచేస్తున్నాము



వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 30

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు ను మర్యాదపూర్వకంగా కలిసి, అభినందించి, శాలువాతో సన్మానించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు లయన్ మహేష్ గౌడ్, అడ్వొకేట్ రాములు, లయన్ కె.వి . రమేష్ రాజు(మాజీ జైలు అడ్వైసరీ మెంబెర్ ), నాయిని సత్యనారాయణ (బీజేపీ జిల్లా నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్య ఉద్యమాల నాయకుడు, సీనియర్ పాత్రికేయులు శర్మ అస్తమయం



మిర్యాలగూడ, జనవరి:-30 (వార్త మిర్రర్) నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రజా ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్టు అనారోగ్యంతో హైదరాబాదులో రెండు రోజులుగా చికిత్స పొందిన అనంతరం మంగళవారం సాయంత్రం మరణించారు. వీరు మిర్యాలగూడ ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమ పోరాటాలలో పాల్గొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల పిలుపుతో వేసవి సెలవుల్లో గ్రామాలకు తరలండి అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో పర్యటించి వారి సమస్యలు తెలుసుకొని, పరిష్కారం కోసం సూచనలు చేసే వారిని పలు గ్రామాల ప్రజలు నీ వృత్తం చేసుకుంటున్నారు. ప్రజా ఉద్యమాలలో పాల్గొన్న సమయంలో అనేక జైలు జీవితాలతో పాటు, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ, తరువాత పాత్రికేయ వృత్తిలో ఎక్కువగా ప్రజా సమస్యలపై అనేక వార్త, వ్యాసాలు రాసి ప్రజా సమస్యల కోసం ఎప్పుడు పాటుపడేవాడని మిర్యాలగూడ ప్రాంత ప్రజలు శర్మ అకాల మరణం పట్ల వ్యక్తం చేశారు.



## గట్టుప్పల్ లో 24 గంటలు బెల్టు షాపులు జోరుగా దందా

### విచ్చలవిడిగా బెల్టు షాపులకు సరఫరా చేస్తున్న గట్టప్పల్ శ్రీ లక్ష్మి వైన్స్

### చూసి చూడనట్లు వదిలేస్తున్న అబ్కారిశాఖ

### అధికారుల కన్నుసన్న లోనే జరుగుతున్నాయని ప్రజల గుసగుసలు

గట్టుప్పల్ వార్తమిర్రర్ ప్రతినిధి జనవరి 30:తెలంగాణ రాష్ట ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా మద్యం భూతన్ని తెలంగాణ నుండి పారాదోలాలని ఉక్కు సంకల్పంతో చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే కానీ వైన్స్ యజమానులు, అధికారులు పట్టించుకోకుండా రైతుల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారు,నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం(గ్రా) ఉన్న శ్రీలక్ష్మి వైన్స్ నుండి బెల్టుషాపులకు విచ్చలవిడిగా సప్లై చేస్తున్నారు గట్టుప్పల్ మండలమే కాకుండా పక్క మండలంలో ఉన్న బెల్టు షాపులకు కూడా ఇస్తున్నారని , మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అధికారులకు బెల్టు షాపులు బంద్ చేయించండి అని ఆదేశాన్ని ఇచ్చిన కూడా అతని మాటలను తుంగలో తొక్కి సంపాదనే లక్ష్యంగా జేబులు దండుకుంటున్నారు,అబ్కారిశాఖ చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ప్రజల ఆరోగ్యం పాడుచేస్తున్నారని ఇప్పటికైనా బెల్టు షాపులకు మందు సప్లైయ్ కాకుండా చూడాలని అన్నారు,అలాగే గట్టుప్పల్ లో రాత్రి పగలు అనే తేడా లేకుండా 24 గంటకు బెల్టు షాపులు విచ్చలవిడిగా నడుస్తున్న పట్టించుకునే నాధుడే లేడని ఇప్పటికైనా పట్టించుకోని మా కుంటుంబాలు బాగుచేయాలనీ పలువురు మహిళలు గ్రామ ప్రజలు మోరపెట్టుకుంటున్నారు.




# సినిమా

## మాట తప్పుతున్న అల్లు అర్జున్!!



ఐకాన్ అల్లు అర్జున్ ప్రస్తుతం 'పుష్ప 2' షూటింగ్ తో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 15న విడుదల కాబోతోంది. ఇక ఈ ప్రాజెక్టు తర్వాత బన్నీ ఏ దర్శకుడితో సినిమా చేస్తాడనేదే సర్వత్రా ఆసక్తికరంగా మారింది. బన్నీ లైనప్ లో చాలామంది డైరెక్టర్స్ ఉన్నారు. కానీ ఎవరితో సినిమా చేస్తాడనేది క్లారిటీ లేదు. గత కొన్నాళ్లుగా బన్నీ డైరెక్టర్స్ విషయంలో మాట తప్పుతున్నాడని వాదనలు ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో బన్నీ డైరెక్టర్స్ విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలను గమనిస్తే ఇది నిజమే అనిపిస్తుంది. ఇప్పటికే చాలామంది దర్శక నిర్మాతలతో సినిమా చేస్తానని చెప్పి మాటతప్పినట్లు స్పష్టం అవుతుంది. ఇక గత కొద్ది రోజులుగా త్రివిక్రమ్, అల్లు అర్జున్ కాంబినేషన్లో తెరకెక్కబోయే నాలుగో సినిమా ఆగిపోతుంది అనే వార్తలు ఇండస్ట్రీ వర్గాల్లో హల్చల్ చేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో బన్నీ డైరెక్టర్స్ విషయంలో మాట తప్పుతున్నాడని అంటున్నారు. విచిత్రం ఏంటంటే, సదరరు దర్శకులతో బన్నీ కమిట్ అవుతున్న సినిమాలన్నీ అఫీషియల్ గా అనౌన్స్ అయిన తర్వాతే క్యాన్సిల్ చేయబడుతున్నాయి. 2017 లో నా పేరు సూర్య నా ఇల్లు ఇండియాసినిమా కంటే ముందు అల్లు అర్జున్కోలీవుడ్డైరెక్టర్ లింగస్వామి తో సినిమా చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టుని కోలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ నిర్మిస్తుందని అధికారిక ప్రకటన కూడా వచ్చింది. కానీ ఆ తర్వాత కొద్ది రోజులకి ఈ ప్రాజెక్ట్ ఆగిపోయింది. తర్వాత బన్నీ వకీల్ సాబ్ డైరెక్టర్ వేణు శ్రీరామ్ తో 'ఐకాన్' అనే ప్రాజెక్ట్ చేసేందుకు కమిట్ అయ్యాడు. అగ్ర నిర్మాత దిల్ రాజు ఈ సినిమాని నిర్మిస్తున్నట్లు అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. అంతేకాదు ఈ సినిమా అనౌన్స్మెంట్ సందర్భంగా అల్లు అర్జున్ తన ట్యాగ్ స్టైలిష్ స్టార్ నుండి ఐకాన్ స్టార్ గా మార్చుకున్నాడు. కట్ చేస్తే.. ఈ ప్రాజెక్టు కూడా ఆగిపోయింది. పుష్ప కంటే ముందు యువ సుధా ఆర్ట్స్, %ఊా%2 పిక్చర్స్ కింద స్టార్ డైరెక్టర్ కొరటాల శివ -అల్లు అర్జున్ కాంబినేషన్లో ఓ సినిమాని ప్రకటించారు.

## షాకింగ్ డెసిషన్ తీసుకున్న తలపతి..?



కోలీవుడ్ స్టార్ హీరో తలపతి విజయ్ గత ఏడాది 'లియో' సినిమాతో భారీ సక్సెస్ అందుకొని ప్రస్తుతం విజయ్ వెంకట్ ప్రభు డైరెక్షన్లో 'గోట్' అనే సినిమా చేస్తున్నాడు.టైం ట్రావెల్ కాన్సెప్ట్ తో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాని జూన్ లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. కాగా ఈ సినిమా తర్వాత విజయ్ కొన్నాళ్లపాటు సినిమాలకు బ్రేక్ తీసుకోబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. గోట్ తర్వాత ఒకే ఒక్క సినిమా చేసి సినిమాల నుండి బిగ్ బ్రేక్ తీసుకోవాలనే ఆలోచనలో విజయ్ ఉన్నట్లు కోలీవుడ్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ సినిమాను కూడా వీలైనంత త్వరగా పూర్తిచేసి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికలలో విజయ్ పోటీ చేయబోతున్నట్లు ఇప్పటికే వార్తలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. విజయ్ పొలిటికల్ ఎంట్రీ దాదాపు ఖరారు అయిపోయిందని, అందుకు సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, త్వరలోనే విజయ్ ఢిల్లీ కూడా వెళ్ళబోతున్నట్లు చెబుతున్నారు. ఈ క్రమంలోనే వెంకట్ ప్రభు సినిమా తర్వాత విజయ్ నటించబోయే సినిమా కోసం పలు తెలుగు, తమిళ నిర్మాణ సంస్థలతో చర్చలు జరుగుతున్నయని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే పలువురు అగ్ర నిర్మాతలు విజయ్ కి భారీ రెమ్యూనరేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. తన రాజకీయ ప్రచారానికి డబ్బు చాలా అవసరం కాబట్టి విజయ్ కూడా తన నెక్స్ ప్రాజెక్ట్ కోసం భారీ రెమ్యునరేషన్ తీసుకోవాలని అనుకుంటున్నారట. అందుకే విజయ్ నెక్స్ ప్రాజెక్ట్ విషయంలో భారీగా చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఇక ఈ క్రూషియల్ ప్రాజెక్టుకి కార్తిక్ సుబ్బరాజ్ మొదటి ఆప్షన్ గా ఉన్నట్లు తెలుస్తోంది. మరి విజయ్ తన నెక్స్ ప్రాజెక్ట్ ఏ నిర్మాణ సంస్థతో చేస్తాడు? ఆ ప్రాజెక్టుకి డైరెక్టర్ ఎవరు? అనేది తెలియాలంటే కొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే.

## ప్రభాస్ పక్కన శ్రీ లీల?



ప్రస్తుతం పాన్ ఇండియా రేంజ్ లో మంచి గుర్తింపును సంపాదించుకున్న ప్రభాస్ ఇక వరుస సినిమాలతో బిజీ బిజీగా ఉన్నాడు అన్న విషయం తెలిసిందే. అయితే మొన్నటి వరకు వరుస ఫ్లాపులతో సతమతమైన ఈ టాలీవుడ్ డార్లింగ్..ఇటీవలే సలార్ అనే మూవీతో ఒక సాలిడ్ హిట్టు కొట్టాడు అనే విషయం తెలిసిందే. ప్రశాంత నీల్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ ఎంతటి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కాగా ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో కల్,కి మారుతి దర్శకత్వంలో రాజా సాబ్ అనే సినిమాలు చేస్తూ ఉన్నాడు. ఇక ఈ మూవీస్ ని కూడా వెంటవెంటనే విడుదల చేసేందుకు రెడీ అవుతున్నాడు ప్రభాస్. అయితే ఈ సినిమాలో పూర్తయిన తర్వాత మరికొంతమంది డైరెక్టర్లు కూడా ప్రభాస్ ఫ్యూచర్ ప్రాజెక్ట్స్ లిస్టులో ఉన్నారు అని చెప్పాలి. కాగా ప్రభాస్ హను రాఘవపూడి దర్శకత్వంలో ఇక ఒక సినిమా చేసేందుకు రెడీ అయ్యాడు అంటూ ప్రచారం జరిగింది. అయితే ఈ మూవీలో హీరోయిన్గా ఎవరిని సెలెక్ట్ చేస్తారు అనే విషయంపై గత కొన్ని రోజుల నుంచి ఒక చర్చ సోషల్ మీడియాలో జరుగుతుంది. అయితే ప్రస్తుతం టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్గా కొనసాగుతున్న శ్రీలీలను ప్రభాస్ మూవీ లో తీసుకోవాలని హను రాఘవపూడి అనుకున్నాడట. అయితే కథ ప్రకారం హీరో హీరోయిన్ కి సినిమాలో హైట్ వేరియేషన్స్ చాలా ఉంటుందట. ఈ హైట్ వేరియేషన్ పై కొన్ని డైలాగ్స్ కూడా ఉంటాయట. ఆ కారణంతోనే ఇక ప్రభాస్ తో పోల్చి చూస్తే కాస్త హైట్ తక్కువగా ఉండే శ్రీ లీలను హీరోయిన్గా తీసుకోవాలని అనుకున్నాడట హను రాఘవపూడి. అయితే ఈ విషయం తెలిసి ప్రభాస్ ఫ్యాన్స్ మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆ బ్యూటీ పక్కన మా ప్రభాస్ అన్నను చూడాలా వామ్మో వద్దు బాబోయ్ వద్దు అంటూ ఘాటుగా కామెంట్లు చేస్తున్నారు.

## త్వరలో పెళ్లి పీటలెక్కబోతున్న అమీ జాక్సన్



బాలీవుడ్ బ్యూటీ అమీ జాక్సన్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. రామ్ చరణ్ హీరోగా నటించిన 'ఎవడు' చిత్రంతోపాటు రోబో 2.%ూ% చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే, ప్రస్తుతం తెలుగు సినిమాల్లో కనిపించడం లేదు. తాజాగా ఈ అమ్మడు పెళ్లిపీటలెక్కేందుకు సిద్ధమైంది. ప్రియుడు, హాలీవుడ్ నటుడు ఎడ్ వెస్ట్విక్తో అమీ జాక్సన్ ఎంగేజ్మెంట్ జరిగింది. అమీ జాక్సన్ గతంలో జార్జ్ పనయోట్టు అనే బిజినెస్మెన్తో ప్రేమాయణం సాగించింది. అతడితో 2019లో ఎంగేజ్మెంట్ కూడా చేసుకుంది. అనంతరం పెళ్లి కాకుండానే తల్లైంది. అయితే వీరి ప్రేమ ఎక్కువకాలం నిలవలేదు. పెళ్లి పీటలు కూడా ఎక్కకుండానే వీరి బంధానికి ముగింపు పడింది. 2022లో పనయోట్టుతో తన బంధం ముగిసినట్లు అమీజాక్సన్ ప్రకటించింది. అప్పటి నుంచి కుమారుడు ఆండ్రెస్తో ఒంటరిగానే ఉంటున్న అమీ జాక్సన్.. హాలీవుడ్ నటుడు వెస్ట్విక్తో ప్రేమలో పడింది. ఇప్పుడు అతడితో ఎంగేజ్మెంట్ చేసుకుంది. స్విట్జర్లాండ్లో అందమైన ప్రదేశంలో కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో అమీజాక్సన్కు రింగ్ తొడిగి వెస్ట్విక్ ప్రొపోజ్ చేశాడు. అమీజాక్సన్ సైతం వెస్ట్విక్ ప్రొపోజల్కు ఓకే చెప్పేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు అమీ జాక్సన్ ఇన్స్టా వేదికగా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇవి చూసిన అభిమానులు, పలువురు సెలబ్రిటీలు అమీకి శు భాకాంక్షలు తెలుపుతున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038